జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 195 | హైదరాబాద్, మే 07 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# వరంగల్ డిక్లరేషన్ మాత్రమే కాదు.. రైతులకు గ్యారెంటీ

## రాహుల్ గాంధీ



వరంగల్, ప్రజాపాలన ప్రతినిధి : రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు కనీస మద్దతు ధర 15వేల రూపాయలు నేరుగా వారి ఖాతాలోకి చేరేలా ఇప్పుడే డిక్లేర్ చేశాం. పార్టీ లీడర్ రేవంత్‌రెడ్డి ఇప్పుడే వివరించారు. ఇది కేవలం డిక్లరేషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ తరఫున రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని తెలియజేస్తున్నా. రాష్ట్రంలోని ప్రతి రైతు చదవాలే, ఇది కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అని తెలియజేస్తున్నా. ఈ ర్జోష్ వేము చెప్పదలచుకున్న దొక్కటే.. ఈ రోజు రైతులు బలహీన పడ్డారు. వారికి పునాదిగా వ్యవసాయ పరంగా వారికి సపోర్టుగా ఉండేలా ఈ డిక్లరేషన్ ఉంటుంది. మిమ్ములను ఇంతకు ముందు ఒక ప్రశ్న అడిగాను. ఎవరు ఈ రాష్ట్రానికి సంబంధించిన మోసం చేశారని, తెలంగాణ ప్రజల కలను ఎవరు మోసం చేశారని, వేల కోట్ల అవినీతి ఎవరు చేశారు, దీనికి కారకులెవరు, నష్టం చేసిందెవరు అని మిమ్మల్ని అడుగుతున్నా. దీనికి గట్టిగా మీరే చెప్పాలి. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఆలోచన చేయాలే. తెలంగాణ ప్రజలను మోసం చేసిన వారిని, ప్రజల కలలను మోసం చేసిన వారితో మనకు ఎలాంటి సంబంధం ఉండబోదని పార్టీ తరపున తెలియజేస్తున్నా. కాగా, రాహుల్ గాంధీ హిందీ ప్రసంగానికి పార్టీ లీడర్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలుగులో అనువాదం చేశారు.

**ఉంటే ఉండండి పోతే పోండి.. కాంగ్రెస్ పార్టీ నేతలకు సీరియస్ వార్నింగ్!**

టీఆర్ ఎస్‌తో కానీ, బీజేపీతో కానీ ములాఖత్ అయిన లీడర్లు ఎవరైనా ఉంటే ఆ పార్టీలోకి వెళ్లొచ్చు. కాంగ్రెస్‌లో ఉండాల్సిన అవసరం లేదు. ఎన్నికల సమయంలో వారి పనితీరుతోనే టికెట్లు ఇస్తాం. ప్రజల్లో ఉండి సేవ చేసే వ్యక్తులకు మాత్రమే టికెట్లు ఇస్తాం. అని వరంగల్ డిక్లరేషన్ సభ వేదికగా పార్టీలో అంతర్గత గొడవలు సృష్టించే వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు రాహుల్ గాంధీ.సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పుడు దాని వెనకాల ఒక బలమైన కల ఉండేది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇస్తే వారు కన్న కల, వారితోపాటు మీరందరు కన్న కల మీతో పాటు నేను కూడా కల.. నెరవేరడానికి, మీతో పాటు ప్రయాణం చేసి ఆ కలను నిజం చేస్తానని ప్రమాణం చేసి చెబుతున్నా అన్నారు రాహుల్

**బీజేపీకి, టీఆర్ఎస్‌కు ఒప్పందం ఉంది.. నల్ల చట్టాలకు సపోర్టు చేయడమే నిదర్శనం**

పార్లమెంట్‌లో ప్రధాని మోడీ మూడు నల్లచట్టాలు ప్రవేశపెట్టినప్పుడు దానికి మద్దతుగా టీఆర్ ఎస్‌పార్టీ మద్దతు తెలిపింది. బీజేపీకి తెలుసు తెలంగాణలో నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసే శక్తి వారికి లేదు. అందుకోసమే బీజేపీ వారు కేంద్రంలో, ఢిల్లీలో ఉండి రిమోట్ కంట్రోల్ ద్వారా ఇక్కడ టీఆర్ ఎస్ పార్టీని నడపాలని ప్లాన్ చేస్తున్నారు. బీజేపీకి తెలుసు ఎప్పుడు కూడా ఈ భూ ప్రపంచం ఉన్న వరకు కాంగ్రెస్, బీజేపీతోని పొత్తు, ఒప్పందం ఉండదు. సంబంధం ఉండదని, అందుకోసమే బీజేపీ వారు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పడొద్దని టీఆర్ ఎస్‌కు సపోర్టు చేస్తోంది. వారికి మద్దతుగా నిలుస్తోంది. వారి ఒప్పందంలో భాగమే ఇది.దీనికి సాక్ష్యం ఏంటంటే.. తెలంగాణ ప్రభుత్వం ఎంత అవినీతి చేసినా కేంద్ర ప్రభుత్వం ఈడీ ద్వారాగానీ, ఇతర దర్యాప్తు సంస్థల ద్వార గానీ విచారణ జరపడం లేదు. అదే వారి మధ్య ఒప్పందానికి నిదర్శనం. అన్నారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ

**తెలంగాణ కల నెరవేరిందా? ఎవరు లబ్ధిపొందుతున్నారో చెప్పాలే**

వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రైతు సంఘర్షణ సభలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారు. ఆయన మాటల్లోనే.. ప్రసంగం.. "ఈ రోజు రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ. మన రాష్ట్రం కొత్త రాష్ట్రం, నవ రాష్ట్రంగా ఏర్పడ్డది. ఇది చాలామంది యువతులు, అమ్మలు, అక్కలు వారి శ్రమ, రక్తంతో, కన్నీళ్లతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. ఈ తెలంగాణ రాష్ట్రం

(మిగతా 2లో..)

# తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారుతున్నాయి

## తరుణ్ చుగ్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : సరూర్ నగర్ హత్య ఘటనపై తెలంగాణ బీజేపీ ఇంచార్జ్ తరుణ్ చుగ్ స్పందించారు. నడిరోడ్డుపై నాగరాజు అనే దళిత యువకుణ్ని కొట్టి చంపడం దారుణమన్నారు. తరుణ్ చుగ్ ట్వీట్ కి స్పందిస్తూ.. ట్విట్టర్ ద్వారానే తెలంగాణ పోలీస్‌లను యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలంటూ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ విజయ్ సాంప్లా ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ పోలీసులను యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అడగడంపై ఎస్సీ కమిషన్ చైర్మన్ విజయ్ సాంప్లాకి తరుణ్ ఛుగ్ కృతజ్ఞతలు తెలిపారు. సరూర్ నగర్ ఘటన చాలా దుర్మార్గమని, ఇది తెలంగాణ లో దళితుల అధికారాలపై జరుగుతున్న దాడి.. రాజ్యాంగంపై జరుగుతున్న దాడి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ ఘటనపై మౌనంగా ఉందని, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరిని సంతోషంగా ఉంచాలనుకుంటోందని ఆయన ప్రశ్నించారు. దోషులు బహిరంగంగా తిరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తరుణ్ చుగ్ ప్రశ్నించారు.

తెలంగాణలో ఆటవిక రాజ్యం నడుస్తోంది

తెలంగాణ రాష్ట్రంలో అటవిక రాజ్యం నడుస్తోందని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని తరుణ్ ఛుగ్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మౌనంగా ఉండటం దేశానికి, రాజ్యాంగానికి మంచిది కాదన్నారు. సరూర్ నగర్ ఘటన దోషులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తోందని, తెలంగాణలో శాంతి భద్రతలు క్షీణించాయని, కొందరు నేతలను కాపాడటానికి టిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. సరూర్ నగర్ హత్య ఘటన పై తెలంగాణ ప్రభుత్వం కేవలం కంటి తుడుపు చర్యలు తీసుకుందన్నారు. దోషులను కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. పంజాబ్ నుంచి తెలంగాణ కు ఆయుధాలు పేలుడు పదార్థాల సరఫరా ఘటన ఆందోళనకలిగిస్తోందన్నారు. తెలంగాణలో స్లీపర్ సెల్స్ తో కుట్ర జరుగుతుంటే పోలీసులు నిఘా విభాగం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. శాంతి భద్రతల పరిస్థితి దిగజారుతోందని, తెలంగాణ పోలీసులు టిఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారని తెలంగాణ బిజెపి వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ విమర్శించారు.

# రాజకీయ పర్యాటకులు వస్తారు..పోతారు



హైదరాబాద్ : ప్రజాపాలన ప్రతినిధి :కాంగ్రెస్ పార్టీ నాయకులపై సెటైర్లు విసురుతూ కౌంటర్ ఇస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీ పర్యటన గురించి మరోసారి ట్విట్టర్ వేదికగా స్పందించారు. పొలిటికల్ టూరిస్టులు వస్తుంటారు.. పోతుంటారు.. ఇక్కడ ఉండేది మాత్రం కేసీఆరే..' అని పేర్కొన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ సభలో సరిగ్గా రాహుల్ గాంధీ ప్రసంగిస్తున్న సమయంలోనే కేటీఆర్ ట్వీట్ చేయడం గమనార్హం.

# జవహర్ డంపింగ్ యార్డు తొలగిస్తామంటూ అఫిడవిట్

**ఎన్జీటిలో అఫిడవిట్ దాఖలు చేసిన జిహెచ్ఎంసి**




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి :జవహర్ డంపింగ్ యార్డు తొలగించేందుకు జీహెచ్ఎంసీ సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎన్జీటిలో అఫిడవిట్ దాఖలు చేసింది. 11 వాయిదాల్లో 33 నెలల్లో డంపింగ్ యార్డును బయో మైనింగ్ చేస్తామని అఫిడవిట్ లో స్పష్టం చేసింది. ఈ డంపింగ్ యార్డు కారణంగా వాయు, జల కాలుష్యం జరుగుతున్నాయంటూ పిటిషనర్లు ఎన్జీటిని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డంపింగ్ యార్డును తొలగించేందుకు సుముఖత వ్యక్తం చేసిన జీహెచ్ఎంసీ క్రమంగా తొలగించేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు అఫిడవిట్ లో పేర్కొంది.

# టీఎంసీ పాలనకి ఏడాది పూర్తి.. మరుసటి రోజే మర్డర్స్



కోల్‌కతా,ప్రజాపాలన ప్రతినిధి : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ సర్కారు నిన్నటితో ఏడాది పాలన పూర్తి చేసుకుందని.. ఇవాళ హత్యలు మొదలుపెట్టిందని ఆరోపించారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కాశీపూర్?లో హత్యకు గురైన బీజేవైఎం నాయకుడు అర్జున్ చౌరాసియా.. కుటుంబసభ్యులను అమిత్ షా పరామర్శించారు. హత్యపై సీబీఐ విచారణకి ఆయన డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని బెంగాల్ సర్కారును ఆదేశించినట్టు అమిత్ షా చెప్పారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రికి బెదిరింపులు..

# బీజేపీ నేత అరెస్ట్




ఢిల్లీ ప్రజాపాలన ప్రతినిధి :ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి తజిందర్ సింగ్ బగ్గాను పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను చంపేస్తానని వ్యాఖ్యలు చేసిన కారణంగా ఆయనను అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మార్చి 30వ తేదీన జరిగిన నిరసన ప్రదర్శనలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌ను బగ్గా బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియోలను ఆప్ నేతలు పోలీసులకు అందజేశారు. దీంతో తజిందర్ సింగ్ బగ్గాను పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై బగ్గాను అరెస్టు చేసినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే నరేష్ బల్యాన్ ట్వీట్టర్‌లో పేర్కొన్నారు. తన రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టేందుకే సీఎం కేజ్రీవాల్ అరెస్టులు చేయిస్తున్నారంటూ ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి కపిల్ మిశ్రా మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇలా అధికార దుర్వినియోగానికి పాల్పడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.

# బూస్టర్ డోస్ కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందే: హరీశ్‌రావు



హైదరాబాద్ : ఈ దేశ, రాష్ట్ర ప్రజలకు బూస్టర్ డోస్‌ను కేంద్రం ఉచితంగా ఇవ్వాల్సిందేనని తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కోఠి మెటర్నిటీ ఆసుపత్రిలో కొత్త బ్లాక్‌ను, ఐసీయూను, లేబర్ రూంను ప్రారంభించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డబ్బులు తీసుకొని వ్యాక్సిన్ ఇవ్వడం సరికాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బూస్టర్ డోస్‌ను ఉచితంగా ఇవ్వాలని కేంద్ర మంత్రికి స్వయంగా తానే లేఖ రాశానని హరీశ్‌రావు గుర్తు చేశారు. 18 నుంచి 59 ఏండ్ల వయసు మధ్య వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా బూస్టర్ డోస్ ఇవ్వాలన్నారు. దీనికి అనుమతి ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. కానీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ విషయంలో మరోసారి కేంద్రానికి లేఖ రాసి, సంప్రదింపులు జరుపుతామన్నారు.



# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొండ దేవయ్య

## ఎన్నికలు ఏకగ్రీవం, విబేధాలకు తావులేదన్న మాజీ జేడీ లక్ష్మీనారాయణ



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):మతం పూజగదివరకే పరిమితం కావాలి, కులం ఇంటి గడప వరకే పరిమితం కావాలని, ఇంటి నుండి బయటకు వచ్చిన తర్వాత అందరం భారతీయులం దేశం కోసం, సమాజం కోసం ముందుకు సాగాలని మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సంఘం ఎన్నికల్లు నిర్వహించగా అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, కోశాధి కారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్వేశాలకు అతీతంగా ఏక భావంతో ఏకగ్రీవం చేయడం శుభప్రదమని ఆయన వివరించారు. ఎన్నికలు నిర్వహిస్తే విబేధాలు రావడం సహజం, కానీ అందుకు అతీతంగా ఏకగ్రీవం చేయడం సంతోషకరమని తెలిపారు. అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్లా జిల్లా నుండి కొండ దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా వైద్యం వెంకటేశం, కోశాధికారిగా విష్ణు జగతి ఎంపికయ్యారని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ జాయింట్ కలెక్టర్ నాగేంద్ర బాబు వ్యవహరించారు. మున్నూరు కాపుల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తాని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య స్పష్టంచేశారు. ఉద్యోగ ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజిక వర్గాల్లో మున్నూరు కాపు భవనాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత కొద్ది ఏళ్లుగా మున్నూరు కాపు సంఘం ఏర్పాటుకు కృషి చేస్తుండగా ఈరోజు రూపం దాల్చిందని పలువు తెలిపారు. మున్నూరు కాపులు కేవలం ఓటు బ్యాంక్ కే పరిమితం కాకూడదని అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రాజకీయాలతో పాటు విద్య, వైద్యం, ఇంజనీరింగ్ ఇతర విభాగాల్లో పని చేస్తున్నవారిని ఐక్యం చేసి కమిటీలు ఏర్పాటు చేయడం, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని అధ్యక్షులు కొండా దేవయ్య స్పష్టం చేశారు. ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అందుకోసం కావల్సిన మౌళిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని వివరించారు. రైతులకు అండగా నిలువాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్లు కొన్ని కుటుంబాలకు అందుతున్నాయి కానీ అందరికీ అందాల్సిన సమయం ఉందన్నారు. అధికారిగా ఎదగడమే కాదు గానీ ఆ అధికారి ఇంట్లో పనిచేస్తున్న సేవకలు కూడా అధికారిలా ఎదిగితేనే రిజర్వేషన్ లకు న్యాయం జరుగుతుందనని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ చైర్మన్ వద్దిరాజు రవిచంద్ర, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు అధ్యక్షులు, నియోజికవర్గాలు నేతలు, మండలాల కమిటీ నేతలు సుమారు వెయ్యికిపైగా హాజరయ్యారు.

## జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా మే 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : వేసవి కాలం అయినందున జిల్లాలో నీటి సమస్య లేకుండా ప్రజలందరికీ తాగునీరు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్యాయంతో పూర్తి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం లో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి, గ్రామీణ నీటి పారుదల శాఖ ఈఈ వెంకటపతి తో కలిసి తాగునీటి పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాలకు సైతం రాగు నీరు అందించడం సంతోషకరమైన విషయమని, వేసవి కాలం అయినందున ప్రజలందరికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భగీరథ పైపు లైన్లు, నల్లాలు, బోర్ వెల్ మరమ్మతులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వెంటనే పనులు పూర్తిచేయాలని, పైపులైన్ల లీకేజీల సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగు నీటి సరఫరాలో సమస్య ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్లు, బోర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని, ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో త్రాగునీటి సరఫరాపై ఆయా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల ఈఈ నాగేశ్వర్ రావు, డిఈ లు, ఏఈఓ లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కాంగ్రెస్ సభకు బయలుదేరిన బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు



బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి: శుక్రవారం నాడు వరంగల్ లో జరిగిన రైతు సంఘర్షణ సభకు మాజీఎమ్మెల్సీ ,ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , నాయకత్వంలో సభకు బయలుదేరిన బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ని నివారించుకోవాల్లి: కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, మే 6, ప్రజాపాలన :ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి సరైన చికిత్స ద్వారా నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ వ్యాధి పరీక్ష కేంద్రాన్ని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా? అరవింద్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలలో సాధారణంగా వచ్చే అవకాశం ఉన్న గర్భసంచి, రొమ్ము క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను చాలా వరకు తగ్గించుకోచ్చని తెలిపారు. చాలా మందిలో అవగాహన లేమి ఉంటుందని, ఒకవేళ అవగాహన ఉన్న బయటకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న మహిళలు ఈ డిటెన్షన్ సెంటర్ను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేసుకోవాలని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స పొందినట్లయితే సమస్య తీవ్రతరం కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. 9 నుండి 30 సం౹ఎల వయస్సు ఉన్న వారు ఖచ్చితంగా క్యాన్సర్ నిరోధక టీకా తీసుకోవాలని, 30 నుండి 60 సం?ల వయస్సు గల వారు ప్రతి 5 సం?లకు ఒకసారి పరీక్ష చేయించుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుచున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీహర్ష కళాశాలలో పరీక్షలు జరుగుచున్న తీరును పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి కాలం కావడంతో ఓ. ఆర్.ఎస్. ఇతరత్రా మౌళిక సదుపాయాలు కల్పించాలని కళాశాల యాజమాన్యం, నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల అభివృద్ధి లో జిల్లాను ముందంజలో ఉంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా మే 6 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రజలకు సేవలను మరింత సులభంగా చేసే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలతో జిల్లా కలెక్టరేట్ సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజ లో ఉంచే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం లో జిల్లా అదనపు కలెక్టర్ రెడ్డితో కలిసి జిల్లా పంచాయతీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేబీ ఆసిఫాబాద్ జిల్లావెల్కమ్ బోర్డు నుండి ప్రతి అంశంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,"నూతన కలెక్టరేట్ వద్ద రోజ్ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని"జిల్లా అంతటా పరిశుభ్రంగా ఉంచాలని,ఎక్కడ చెత్త వెయ్యకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. హనుమాన్ విగ్రహం నుండి జిల్లా లోపలివరకు అంబేద్కర్ చౌక్, కొమరం భీమ్ చౌక్, బైపాస్, వరకు శుభ్రపరిచి మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఇంచార్జ్ పంచాయతీ అధికారి రవి కృష్ణ,రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డిక్లరేషన్ మాత్రమే కాదు.. రైతులకు గ్యారెంటీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఏ ఒక్కరి కోసం ఏర్పడలేదు. ఈ రాష్ట్రం రైతు సోదరులకు, కార్మికులకు, యువతీ యువకులకు ఉందని తెలియజేస్తున్నా.. ఈ రోజు ఎనిమిదేండ్లుగా పరిపాలిస్తున్న తెలంగాణ రాష్ట్ర సమితి గురించి కొన్ని ప్రశ్నలు అడగదలుచుకున్నా.. మనం తెలంగాణ వస్తే ఏమవుతుంది అని కలలు కన్నామో ఆ కల ఏమైంది. ఇప్పుడు ఏం జరుగుతోంది. కేవలం ఒక కుటుంబం మాత్రమే లబ్ధి పొందుతోంది. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు. రైతు సోదరులు చాలామంది ఆత్మహత్య చేసుకున్నారు. వారి కుటుంబాలకు, వేదిక పై ఉన్న ఈ రైతు కుటుంబాలే కాదు. నెలకు వెయ్యి మంది వరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరి కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు అని అడుగున్నా.. అని రాహుల్ గాంధీ ప్రశ్నల మీద ప్రశలు సందించారు."

## నాటిన మొక్కల సంరక్షణ పై శ్రద్ధ తీసుకోవాలి



మంచిర్యాల బ్యూరో, వే 6, ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, సంరక్షణ చర్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అటవీ అధికారి శివాని డొంగ్రెతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల, పంచాయతీ, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నదీ పరివాహక ప్రాంతం, కాలువలు, తూముల వెంట విస్తృతంగా మొక్కలు నాటేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలువల వెంట మొక్కకు మొక్కకు మధ్య 3 మీటర్ల వ్యత్యాసం ఉండేలా చూసి వరుస క్రమంలో మొక్కలు నాటాలని, మారేడు, అల్లనేరేడు, ఇతరత్రా రకరకాలైన మొక్కలను నాటాలని, వెదురు మొక్కలలో ఎదుగుదల వేగంగా ఉంటుందని తెలిపారు. రాళ్ళవాగు వెంట రెండు వైపులా వివిధ రకాల మొక్కలను వరుసగా నాటేందుకు కార్యచరణ రూపొందించాలని, గోదావరి పరివాహక ప్రాంతం 146 కిలోమీటర్లు కాగా మొక్కలకు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించి తెల్లమద్ది, సర్వాయి, అల్లనేరేడు, త్వరగా పెరిగే మొక్కలను నాటాలని సూచించారు. నీల్వాయి వాగు పరివాహక ప్రాంతంలో రెండు వరుసలలో మొక్కలు నాటాలని, సుందిళ్ళ, అన్నారం వద్ద 11 ఎకరాల భూమి ఉండగా అందులో యాదాద్రి పల్లెప్రకృతి వనాల తరహాలో బ్లాక్ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రాణహిత, కడెం ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మొక్కలు అనువైన ప్రదేశాలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు. 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను జిల్లాలో గుర్తించిన ప్రదేశాలు, నాటేందుకు అవసరమైన మొక్కలు ఇతరత్రా పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయడంతో పాటు అవసరమైన ప్రణాళికలు రేపటి సాయంత్రంలోగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, పంచాయతీరాజ్ ఈ.ఈ. ఆర్.ప్రకాష్, నీటి పారుదల శాఖ అధికారి, రోడ్లు-భవనాల శాఖ ఈ. ఈ. రాము, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గానికి చెందిన నాగరాజు పై హత్య జరిగిన వారిని వెంటనే శిక్షించాలని ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



ఇబ్రహీంపట్నం మార్చి తేది 6 ప్రజాపాలన ప్రతినిధి.దళిత వర్గానికి చెందిన నాగరాజు ముస్లిం వర్గానికి చెందిన అశ్రీన్ అనే అమ్మాయి ని ఇటీవల కాలంలో వీళ్లిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు, మతాంతర వివాహం చేసుకున్న కోపంతోనే మూబీన్ అనే వ్యక్తి రాడ్డుతో కొట్టి,కత్తితో పొడిచి నడిరోడ్డు పైన నగరాజుకి హత్య చేశాడు. వెంటనే నింధితులను పైన పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని , ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు తరంగ్ డిమాండ్ చేశారు ,ప్రేమ,కులాంతర,మతంతరా వివాహం చేసుకున్న వాళ్లకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని ప్రభుత్వంని ఎస్ ఎఫ్ ఐ, డిమాండ్ చేశారు.

## క్రీడా సామగ్రిని అందించిన జెడ్పిటిసి, ఎంపీటీసీ, దంపతులు



బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి నియోజకవర్గం లోని వేమనపల్లి మండలానికి చెందిన వేమన పల్లి జడ్ పి టి సి ఆర్, స్వర్ణలత, నీల్వాయి ఎంపీటీసీ ఆర్, సంతోష్ కుమారు దంపతులు స్థానిక కీడా కారులకు గురువారం క్రికెట్ కి సంబంధించిన క్రీడా సామాగ్రి ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమనపల్లి యువకులు, క్రీడల్లో రాణించాలని, వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేలా, వారిని ప్రోత్సహించడానికి క్రికెట్ క్రీడా సామగ్రి అయిన బ్యాట్లు, గ్లోజెస్, వికెట్స్, బాల్ ను అందజేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇంచార్జి చెన్నూరి సమ్మయ్య మాదిగ, నీల్వాయి సర్పంచ్ గాలి మధు, మండల మాజీ కో అప్షన్ సభ్యులు సాబీర్ అలీ , వేమనపల్లి మాజీ సర్పంచ్ తోకల రామచందర్, పిఎసిఎస్ డైరెక్టర్ చెన్నూరు చందు, మాజీ వైస్ ఎంపీపీ ఒడిలా రాజన్న, నాయకులు పూర్న చందర్ రెడ్డి ఇగురం జగన్, పుప్పిరెడ్డి వినోద్ రెడ్డి, చెన్నూరి పురుషోత్తం, కోడూరి దుర్గయ్య, మంత్రి రమేష్, కుమ్మరి శ్రీనివాస్ ,అంజాద్ అలీ, ఎల్లల శేఖర్, లడ్డు, ప్రముఖ క్రీడాకారుడు సంపత్ రెడ్డి, వేమన పెల్లి యువకులు, తదితరులు, పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రీడా కారులు మాట్లాడుతూ, అడిగిన వెంటనే క్రీడా సామగ్రి అందజేసిన మండల జడ్పీటీసీ ఆర్, స్వర్ణలత, నీల్వాయి ఎంపీటీసీ ఆర్, సంతోష్ కుమార్ దంపతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభకు బయలుదేరిన మండల కాంగ్రెస్ శ్రేణులు



బోనకల్, మే 6 ప్రజా పాలన ప్రతినిధి: వరంగల్ లో జరుగుతున్న రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు.రైతాంగ సమస్యలే ప్రధాన అజెండాగా జరగబోయే సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు రైతు సంఘర్షణ సభకు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీ.కృష్ణయ్య,మండల నాయకులు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్, జోయిన బోయిన గోవిందు, చిన్న మల్లయ్య,కొమ్మినేని నాగేశం. చేబ్రోలు కృష్ణయ్య, చేబ్రోలు బాబురావు,బంధం సైదులు, ఆవునూరి సత్యనారాయణ, కొత్తపల్లి రవి,తాళ్లూరి శ్రీనివాసరావు,జంగాల నాగరాజు,తాళ్లూరి లాజరు, ప్రేమానందం,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బెల్లం వేణుఅన్న యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత



ఆలేరు మే 6 ప్రజాపాలన ప్రతినిధి: మన 59 వ డివిజన్ దానవాయిగూడెం లో ఇటీవల మరణించిన గాదెరాజుల సారయ్య గారి కుటుంబాని కి బెల్లంవేణు అన్నయూత్ ఆధ్వర్యంలో 4000/- వేల రూపాయల నగదు ,మరియు కోలా సత్యనారాయణ గారు25%ఖ+% ల బియ్యాన్ని ఆర్థికసాహయంగా అందజేయడం జరుగింది డివిజన్ అధ్యక్షులు నల్లూరి మధు బాబు గారు కార్యదర్శి గంగి సర్ప కొండలు బట్టపోతుల సతీష్, మరియు గడ్డం బాను,దుద్దెల సురేష్,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ భీమనబోయిన సురేష్ యూత్ లీడర్ మిట్టగడపల మహేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తిమ్మెట్ల వెంకన్న వేముల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం



ఇబ్రహీంపట్నం మార్చి తేది 6 ప్రజాపాలన ప్రతినిధి. :మే 6 న వరంగల్ లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ పాల్గొనే రైతు సంఘర్షణ సభ కు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు రమేష్ రెడ్డి. శశిధర్ రెడ్డి. రాఘవేందర్ రెడ్డి.. శ్రీకాంత్.. శ్రీనివాసరెడ్డి. జైహింద్. ప్రవీణ్..రాము. కిరణ్. రాజు. కిషోర్. తో పాటు తదితరులు తరలి వెళ్లారు.

## అక్రమంగా వెలుస్తున్న పెంట్ హౌస్లు.. చోధ్యం చూస్తున్న అధికారులు



మేడ్చల్ (ప్రజాపాలన) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం ఆవరణలోని పద్మశాలి టౌన్షిప్ లో విచ్చలవిడిగా పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో టీడీపీలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదంతో కఠిన చర్యలు తీసుకొని అక్రమ షట్టర్లను మరియు పెంట్ హౌసులను డెమోలిషన్ చేయడం జరిగినది. కానీ అప్పటి నుండి మళ్ళీ ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులకు ఆసరాగా మారి అక్రమ పెంట్ హౌసులు మరియు కమర్షియల్ షట్టర్లను నిర్మించడం జరుగుతుంది. ఒకరిని చూసి మరొకరు అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం చోద్యం చూస్తూ వారిని ప్రోత్సహించడానికి కారణమవుతున్నారు. మున్సిపల్ రూల్స్ కి కట్టుబడి నిర్మించాల్సిన గృహ నిర్మాణాలు వారికి ఇష్టం వచ్చినట్టుగా నిర్మించుకుంటూ పోతున్న వారిని ఏమాత్రం పట్టించుకోక పోగా కళ్ళు మూసుకుని నిద్రిస్తున్న అధికారులు ఇకనైనా మేల్కొని మరల అక్రమ నిర్మాణాలు తిరిగి చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

## వరంగల్ రైతు సంఘర్షణ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇబ్రహీంపట్నం మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి:వరంగల్లో జరుగుతున్న రైతు సంఘర్షణ సభ కు వెళుతున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి అవుటర్ రింగ్ రోడ్డు వద్ద ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పిఏసిఎస్ డైరెక్టర్లు,ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెన్నార్ యువసేన టీం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## వరంగల్ రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభకు వెళ్ళినన్న రేకొండ గ్రామ శాఖ



కరీంనగర్ మే 6 ప్రజాపాలన ప్రతినిధి : గురువారం నాడు జరిగిన రాహుల్ గాంధి రైతు మహ సంగ్రామ సభకు జిల్లాలోని చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన రైతుల,కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు స్థానిక నాయకుడు గంద్రత్ రామన్న నేతృత్వంలో తరలి వెళ్ళారు. అంతకు ముందు ఇంటింటా ప్రచారం చేసి రాహుల్ గాంధీమహ సభను విజయవంతం చేయాలని కోరారు. రైతుల జీవితాలు బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఈ ప్రాంత నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నాయకత్వాన్ని బలపరచాలని రామన్న కోరారు. జై కాంగ్రెస్..జైజై రాహుల్ గాంధీ అంటూ భారిగా నినాదాలు చేస్తూ సభకు తరలి వెళ్ళారు.

## విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి.శ్రీనివాస్ ఘనంగా సన్మానం



మధిర మే 6 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు వైరా విధులు నిర్వహించి బదిలీపై నిర్మల్ జిల్లా కు వెళ్లిన బండి శ్రీనివాసరావు కి కూర్చో ఈరోజు మధిర వైరా డివిజన్ విద్యుత్ శాఖ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మధిర అ సబ్ డివిజన్ ఏడీఈ గా విధులు నిర్వహించి కొత్తగూడెం జిల్లాకు కు బదిలీ అయిన పురుషోత్తం కి, మధిర పట్టణ ఎఈ గా విధులు నిర్వర్తించి అశ్వరావుపేట కు బదిలీ అయిన శరత్ కుమార్ కి ,మధిర ఈ ఆర్ ఓ విశాఖపట్నం జఈం గా విధులు నిర్వర్తించిన వెంకట్ నర్సయ్య గారికి ఈరోజు మధిర శ్రీరస్తు కళ్యాణమండపం లో వైరా డివిజన్ విద్యుత్ శాఖ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా డివిజన్ డి ఈ బాబు రావు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ కొరకు ప్రతి ఒక్కరు కష్టించి పనిచేసి వినియోగదారు లకు అంతరాయం లేని విద్యుత్తు అందించాలని, ఈరోజు సన్మానం పొందిన అధికారులు ఈ ప్రాంత వినియోగదారుల మన్ననలను పొందటమే కాకుండా విద్యుత్ శాఖ సిబ్బంది యావత్తూ అభిమానంతో కొనియాడడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు వైరా సబ్ డివిజన్ ఏడీఈ రామకృష్ణ అధ్యక్షత వహించారు .వైరా డివిజన్ఈఇ లు నాగేశ్వరావు, ఉమామహేశ్వర రావు , శ్రీధర్ ,కుమార్ , లావణ్య, లక్ష్మీ ప్రియ, ఎఎం ప్రభాకర్, సబ్ ఇంజనీర్స్ ,విద్యుత్ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, కార్మికులు, ఆర్టిజన్స్ ,రిటైర్డ్ ఎంప్లాయిస్, డివిజన్ ఆఫీస్ సిబ్బంది, మధిర, వైరా ఇఈం ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన డా" బి. ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహన్నీ ముఖ్యఅతిథిగా హాజరైన, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ అన్ని కులాలకు, మతాలకు, తీసిపోని విధంగా రాజ్యాంగ రూపకల్పన చేసిన గొప్ప మేధావి అని, ఆయన చేసిన పనులు, రాసిన రచనలు, వల్లనే బడుగు బలహీన వర్గాల వారికి, విద్యా పరంగా, రాజకీయ పరంగా, ఉద్యోగ పరంగా, ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేయడం వల్లనే,, రిజర్వేషన్లు, పొందుతూ మనం ఈ స్థాయిలో కొనసాగుతున్నామని అందుకే, అంబేద్కర్ ఆలోచనలను, ముందు తరాల వారికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా సింగరేణి జీఎం, జి, సంజీవరెడ్డి , సింగరేణి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శౌర్య , టీబీజీకేఎస్ ఆస్పత్రి పిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ , కౌన్సిలర్లు గెల్లి రాయలింగు , ఏరియా ఆసుపత్రి ఆర్గనైజింగ్, కార్యదర్శులు, దార స్వరూప రాణి, చెవిటి సుదర్శన్, సోకాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రసరంజని కుమారి, అరుణ సుందరి, ఇతర ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్, టీబీజీకేఎస్, నాయకులు, ఆస్పత్రి ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## వరంగల్ రైతు సంఘర్షణ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మంచిర్యాల టౌన్,మే06, ప్రజాపాలన: వరంగల్ లో జరగబోయే రైతు సంఘర్షణ సభకు మంచిర్యాల నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం నుండి దాదాపు 400 ప్రత్యేక వాహనాల ద్వారా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పూదరి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పాల్గొనే సభకు జిల్లా నుండి పెద్దసంఖ్యలో తరలివెళ్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పోరాటాలకు ఈ సభ వేదిక కానున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో రైతులతో పాటు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ టిఆర్ఎస్ పార్టీలను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## రాహుల్ గాంధీ సభకు తరలిన రైతులు పార్టీ కార్యకర్తలు



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి :నేడు వరంగల్ లో తలపెట్టిన రైతు సంఘర్షణ సభకు రైతుల పక్షాన పోరాటానికి సమర శంఖం పూరించడానికి వస్తున్న జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ బహిరంగ సభకు రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వేళ్ళారు. తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ గురువారం నగర శివారు గ్రామాల్లో రాహుల్ గాంధీ సభ కర పత్రాలను అందజేస్తూ ప్రచారం నిర్వహిస్తూ తరలి వెళ్ళారు. ఈసందర్భంగా సుప్రభాత రావు, కోమటిరెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణానికి సాయంత్రం రాహుల్ గాంధీ వస్తున్నారనీ, రైతులందరూ వేలాదిగా స్వచ్ఛందంగా కదలి వచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు కనువిప్పు కలిగేలా సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బంగారు తెలంగాణలో రైతుల బతుకు బక్కచిక్కిన బజార్లా మారిందని, తెలంగాణ రైతాంగం బతుకులు మార్చడానికి కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని, దానికి తోడుగా తెలంగాణ రైతాంగానికి మంచి రోజులు రావాలంటే కేంద్రం లోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించే వరకు పోరాడాలని ఇందుకుగాను రైతులు అండగా ఉండాలని కోరారు. మోదీ, కేసీఆర్ ల పనితీరును ఎండగట్టడానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతన్న గొంతుకగా గళం విప్పుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే.. ఉద్యమం ముసుగులో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి తెలంగాణ రైతాంగాన్ని వంద సంవత్సరాలు వెనక్కు నెట్టి, తెలంగాణ లో కుటుంబ పాలనకు తెర తీసింది వాస్తవమని రైతులు గుర్తేరుగాలన్నారు.

పంట రుణాలు మాఫీ చేయండి

## పెరిగిన ధరలు అనుగుణంగా ఖరీఫ్ పంట బ్యాంక్ రుణాలు పెంచాలి: పశ్య పద్మ



ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పంట రుణాలు మాఫీ చేస్తాం అని ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా ఖరీఫ్ పంట బ్యాంకు రుణాలు ఎకరానికి రెండు లక్షల రూపాయలు రైతులకు ఇవ్వాలని ఆర్. బి. ఐ ఆదేశాల మేరకు బ్యాంకు రుణాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్ భవనములో ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం లో ఆమె పాల్గొని ప్రసంగించారు వరి ధాన్యం కొనుగోలు చేయటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వారు ఆరోపించారు తడిసిన వడ్లు కొనుగోలు చేయడంలో అధికారులు పట్టించుకోవట్లేదు వారు ఆవేదన వ్యక్తం చేశారు రానున్న ఖరీఫ్ వ్యవసాయ సాగు కల్తీ లేని విత్తనాలు ఎరువులు రైతులకు అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని వారు ప్రభుత్వాని కోరారు హుజూర్ నగర్ లో జూలై 1 2 3 తారీకుల్లో తెలంగాణరాష్ట్ర రైతు సంఘం మహాసభలు నిర్వహించినట్లు వారు తెలిపారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రైతు భీమా వలె పంటల బీమా కూడా ప్రణాళికాబద్ధంగా అమలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారు కోరారు గ్రామ గ్రామాన రైతు సంఘం కమిటీ లు ఏర్పాటు చేసుకొని రైతుల్లో చైతన్యం కల్పించి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం రైతు సమరభేరీ సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కూచిపూడి రవి మామిడి సుదర్శన్ రెడ్డి కనక బండి సీతారాములు తాత వెంకటేశ్వరావు మల్లికార్జున్ రావు గుణ గంటి లక్ష్మీనారాయణ నల్లమోతు నరసింహారావు మార్గం శ్రీనివాసరావు కొండ రామకృష్ణ స్వర్ణ రమేష్ తండు సోమయ్య బండారుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 9న ఎస్ టి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూ: మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత



బెల్లంపల్లి వేం 6 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని ఎస్టి నిరుద్యోగ యువతీ, యువకులు, 2020 – 21 సంవత్సరానికి గాను రుణాల కోసం, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు, ఈ నెల 9న సోమవారం మున్సిపల్ కార్యాలయంలో, బ్యాంకుల వారిచే ఇంటర్వ్యూలను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జంపాల రజితతెలిపారు . దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, ఉదయం 11 గంటలకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్టు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని బ్యాంకు వారు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

## వందర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన వేముల మానస

### ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే చిన్నయ్య



బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన, వేముల మానస 150 నిమిషాల్లో 2800 శ్లోకాలు కంఠస్తం చేయడం,ద్వారాఅద్భుతమైన రికార్డును సృష్టించారని. అంతేకాకుండా ఆమెకు రామాయణానికి సంబంధించిన ప్రవచనాల గురించి, గొప్ప జ్ఞానం ఉందని, అలాగే ఆమె తన ప్రవచనాలను 3.5 గంటలపైన ఎటువంటి విరామం తీసుకోకుండా నిరంతరంగా ఇవ్వగలదని. ఈ ఘనత వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చేరిందని వండర్ బుక్ ఆఫ్ రికార్డు నిర్వాహకులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మానసను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి, సుదర్శన్ , కౌన్సిలర్ రమేశ్ , బెల్లంపల్లి పట్టణ తెరాసా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ , నాయకులు శ్రీధర్ , రేవెల్లి విజయ్ , శ్రీనివాస్, మరియు మానస కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 07, మే 2022


## ధరణి రద్దుతోనే రైతుకు రక్ష

ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు భూచట్టాలను సవరిస్తున్నా భూదురాక్రమణలను, భూమాఫియాలను నియంత్రించలేకపోతున్నాయి. ముఖ్యంగా రియలెస్టేట్, పారిశ్రామికరంగ వ్యాపారాలు పెరిగినకొద్దీ రైతు సాగుభూమిపై ఒత్తిడి పెరుగుతుంది. దాని ప్రభావం రెవెన్యూ రికార్డులపైన, రైతులపైన పడుతుంది. ఎవరు వాస్తవ హక్కుదారులు, ఎవరు హక్కుదారులు కాదు అనే విషయాన్ని రెవెన్యూ రికార్డులు చెప్పలేకపోతున్నాయి. చేతిలో పట్టా కాగితం ఒకరి పేరుతో ఉంటుంది, ఇంకొకరు సాగు చేస్తుంటారు. రికార్డులలో మరొకరి పేరు ఉంటుంది. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు అక్రమ రిజిస్ట్రేషన్‌లపై దృష్టి పెట్టలేకపోతుంది. దీని వల్ల భూవివాదాలు తలెత్తి సాగుభూములు బీడుభూములుగా మారుతున్నాయి. జిల్లా కలెక్టర్‌లకు, రెవెన్యూ డివిజినల్ అధికారులకు, తహశీల్దారులకు వచ్చే పిటీషన్‌లలో 60 నుంచి 70శాతం వరకు భూవివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయి. అదే విధంగా సివిల్, క్రిమినల్ కోర్టులలో కూడా 62శాతం కేసులు భూవివాదాలకు సంబంధించినవే అని వివిధ సర్వేల్లో వెల్లడయ్యింది. చేతిలో పట్టా, సాగులో భూమి, రికార్డులో పేరు ఉంటే తప్ప రైతుకు భూమిపై పూర్తి భద్రత ఉండదు. దీనికోసం పేద రైతులు దశాబ్దాలుగా పడరానిపాట్లు పడుతున్నారు. సన్నకారు, చిన్నకారు రైతులు ఈ మధ్య కాలంలో సాగుపని కంటే, సాగేతర సమస్యలతో, ముఖ్యంగా న్యాయపరమైన సమస్యలతో, ఎక్కువగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. పేద రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో డిమాండ్ చేస్తే, ఆ డిమాండ్ మేరకు ప్రభుత్వం ప్రజల భూ సమస్యలను అధ్యయనం చేయడానికి కోనేరు రంగారావు కమిటీని, జస్టిస్ గిర్‌గిలాని కమిటీని వేసింది. ఆ కమిటీ పేద ప్రజలు అనేకమైన భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రకారం%--% ప్రభుత్వాలు అసైన్డ్ భూములకు, మిగులు భూములకు చట్ట సవరణలు చేసి రిజిస్ట్రేషన్ నిబంధనల ద్వారా పేదలకు ఇచ్చిన భూమి రికార్డులను రాత్రికి రాత్రి మార్పులు చేస్తున్నాయి. వాస్తవ హక్కుదారులకు నష్టం జరిగి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 162,288,56 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి 1,23,793 కేసులు పెండింగులో ఉన్నట్లు కోనేరు రంగారావు కమిటీ చెప్పింది. షెడ్యూల్డు ఏరియా భూబదలాయింపు చట్టం 1/70 (ఎల్.టి.ఆర్. చట్టం), భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ చట్టం 9/77, రక్షిత కౌలుదారు చట్టాలు, మహిళా వారసత్వ చట్టం (హిందూ వారసత్వం చట్టం)... ఈ చట్టాల కింద గుర్తించిన స్థిరాస్తికి సంబంధించిన హక్కులు అన్నీ వివాదాస్పదంగా ఉన్నాయని, ఇప్పటికే పేద రైతులకు పంపిణీ చేసిన భూములు చాలావరకు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నాయని, పట్టాలు పంపిణీ చేసినా భూములు చూపనివి, ఒకే సర్వే నెంబరు కలిగిన భూములకు నాలుగు ఐదు పట్టాలు ఇచ్చినవి, పేద రైతులకు ఇచ్చిన భూములు అన్యాక్రాంతమైనవి ఉదంతాలు చాలా ఉన్నాయని కమిటీ నివేదిక తెలిపింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 60 లక్షల ఎకరాల భూమి అసైన్‌మెంట్ ద్వారా పేద రైతులకు పంపిణీ చేస్తే, అందులో సుమారు 48 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు కమిటీ నివేదిక చెబుతోంది. దీనికి పేద రైతుల అమాయకత్వం ఎంత కారణమో, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అంతకంటే ఎక్కువ కారణం. కోనేరు రంగారావు కమిటి చేసిన సిఫారసులను అమలు చేయకుండా, పేద రైతుల భూములను అన్యాక్రాంతం చేయడానికి ఎవరికి వారు పోటీపడి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఈమధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా పరిగణించి పావుగంటలో మ్యుటేషన్, పది నిమిషాల్లో పట్టాదారు పాసుపుస్తకం అనే పేరు మీద 'ధరణి' పోర్టల్‌ను తీసుకువచ్చింది. ఈ పోర్టల్ వలన రైతులు హరిగోస పడుతున్నారు. అన్ని భూసమస్యలకు సర్వరోగ నివారణిగా పేర్కొన్న ధరణి పోర్టల్ ఇప్పుడు రైతు మెడకు గుదిబండగా మారింది. కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టంలో సాగుకు సంబంధించిన వివరాలను, ముఖ్యంగా పహాని, 1బి రికార్డులలో సాగు యాజమాన్య హక్కులను తొలగించి, భూమి రికార్డులలో వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు కాకుండగా, సాగు కాలమ్‌ను ఎత్తి వేసింది. కాస్రాలో ఉన్నటువంటి వివరాలకు మాత్రం చట్టబద్ధత కల్పిస్తూ, మిగతావాటిని పరిగణలోనికి తీసుకోపోవడం వలన రైతులు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం 2 కోట్ల 77 లక్షల ఎకరాల భూమికి గాను 1 కోటి 53 లక్షల ఎకరాల భూమిని ధరణిలో నమోదు చేసినట్లు, 93శాతం క్లియర్ యాజమాన్య హక్కులు కల్పించినట్లు, 60లక్షలకు పైగా పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్లు ప్రభుత్వం లెక్కలు చెబుతున్నది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా కొనసాగుతున్నదని ప్రభుత్వం చెబుతున్నా ధరణిలో ఉన్న సాంకేతిక లోపాల వల్ల రిజిస్ట్రేషన్ కాని భూముల జాబితా రోజురోజుకు పెరిగిపోతున్నది. రికార్డులలో చిన్న చిన్న తప్పులను సవరించడానికి కూడా కలెక్టరుకు మాత్రమే అధికారం ఉన్నది. దీనికి మరో కోణంలో ఒక రైతుకు కొద్ది భూభాగంలో సమస్య ఉంటే ఆ భూమి ఉన్న సర్వే నెంబరు మొత్తం బ్లాక్ చేయడం, జాయింట్ రిజిస్ట్రేషన్ భూములపై కొనుగోలు అమ్మకాలు చేయలేకపోవడము, ధరణి పోర్టల్‌లో జాయింట్ రిజిస్ట్రేషన్ కాలమ్ కన్పించకపోవడం, చట్టబద్ధ హక్కులు పొందటానికి సంబంధించి, వారసులకు భాగాల పంపకాలకు సంబంధించి పరిష్కారాలు ధరణిలో లేకపోవడం, సేల్‌డీడ్‌ను రద్దు చేసుకునే అవకాశం పొందుపరచకపోవడం... ఇలా ఎన్నో సమస్యలు ధరణిలో ఉన్నాయి.

ఒకే సర్వే నెంబర్‌లో కొంత భూమిని వివాదాస్పదంగా (ప్రభుత్వ భూమిగానో, దేవాదాయ భూమినిగానో, అటవీభూమిగానో) చూపించి మొత్తం సర్వే నెంబర్ బ్లాక్ చేయడం అతిపెద్ద సమస్యగా పరిణమించింది. ఆ సర్వే నెంబరులో ఉన్న రైతులు సొంత భూమిని అమ్ముకోలేక, కొనుక్కోలేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యక్తుల పేరుతో కాకుండా సంస్థల పేరుతో ఉన్న భూములను అమ్మడానికి, కొనడానికి అవకాశం లేదు. ఎవరైనా ఇద్దరు భాగస్వాములు కలిపి కొనుక్కున్న భూమిని అమ్ముకోలేని పరిస్థితి ఉంది. పూర్వం యజమాని చనిపోతే అతని భూమిని కుటుంబ సభ్యులంతా కలిసి ఉమ్మడిగా అమ్మే అవకాశం ఉండేది. ఇప్పుడు చట్టబద్ధమైన హక్కుదారుడు మాత్రమే అమ్మేలా మార్పులు చేయడం వలన ఆ చట్టబద్ధతను పొందేందుకు వారసులు ఇబ్బందులు పడుతున్నారు. వారి మధ్య ఏకాభిప్రాయం లేకపోతే ఆ ఇబ్బంది తరతరాల భూసమస్యగా మారగలదు. ఇలా ఇప్పటికే చాలా సమస్యలు ధరణి చుట్టూ తిరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఫ్రీల్యాండ్ లిటిగేషన్ పేరు మీద, భూమి రికార్డుల ఆధునీకరణ పేరుమీద పేద రైతులకు దక్కాల్సిన భూములను రెవెన్యూ రికార్డులలో తప్పుడుగా నమోదు చేస్తున్నది. పేద రైతుల భూములన్నింటినీ లాక్ చేసి, 'ధరణి'లో ఆటోమెటిక్ లాక్ పెట్టి బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ కంపెనీలకు ఏవిధంగా కట్టబెట్టాలా అని చూస్తున్నది. భూ వినియోగ విధానాన్ని తీసుకొచ్చి ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడేటట్లు ఆలోచనలు చేస్తున్నది. రైతు భద్రత కోసం పని చేయటం మాని నేటి ప్రభుత్వాలు రైతు నుంచి భూమిని దోచుకునే స్థాయికి దిగజారాయి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రతి పదేళ్లకూ ఒకసారి సర్వే చేసి భూమిపై యాజమాన్య అనుభవ హక్కులను నిర్ధారించే విధానము తీసుకొస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సర్వే జరగకపోవడం వలన భూకబ్జాలు చేసేవారికి, మరీముఖ్యంగా ప్రభుత్వ భూములను కబ్జాపెట్టి ఆక్రమించడానికి ఎక్కువ అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. దీనిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో రీసర్వే విషయాన్ని ప్రస్తావించింది. కానీ ఇప్పటివరకు ఆ దశలో అడుగులు వేయలేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను ఏవిధంగానైతే రైతులు పోరాడి రద్దు చేయించుకున్నారో అదే విధంగా తెలంగాణలోని పేద రైతులు, కౌలు రైతులు పోరాడాలి. కొత్తగా తీసుకొచ్చిన ఆర్.ఒ.ఆర్ చట్టంలో కబ్జా కాస్తు కాలమ్ (సాగు యాజమాన్యాన్ని తెలియజేసే వివరాలను) తిరిగి పొందుపర్చడం కోసం, ధరణి పోర్టల్ రద్దు కోసం ఉద్యమించాలి.

# ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ఠ



'మనంకష్టపడి సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని ఒక పోలీస్ రాజ్యంగా మార్చడమనేది ఊహాతీతమైన విషయం. ఆ అసంభావ్యతను సంభావ్యతగా మార్చాలని అసోం పోలీసులు ఆలోచిస్తుంటే అది వక్ర ఆలోచనే అవుతుంది..' గుజరాత్ శాసనసభ్యుడు జిగ్నేశ్ మేవానీకి బెయిల్ మంజూరు చేస్తూ బార్‌పేట సెషన్స్ కోర్టు జడ్జి అపరేశ్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలవి. 'తప్పుడు ఎఫ్ఐఆర్' దాఖలు చేసినందుకు, 'న్యాయస్థాన ప్రక్రియను, చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు' అసోం పోలీసులను ఆయన తీవ్రంగా విమర్శించారు. పోలీసుల ప్రప్రథమ రాజ్యాంగ బాధ్యత చట్టబద్ధ పాలనకు నిబద్ధమవడమే. పోలీసులకు, ఒక చిన్న పట్టణంలోని సాహస న్యాయమూర్తి ఈ సత్యాన్నే (ఇది ప్రజాస్వామిక సత్యమే కాదు, ఒక నైతిక సత్యం కూడా) గుర్తు చేశారు. చట్టబద్ధ పాలన మనుగడ మీద మనం ఆశ కోల్పోవలసిన అవసరం లేదని ఆ న్యాయమూర్తి సత్య సంధత మనకు భరోసానిస్తోంది. బార్‌పేట జడ్జి న్యాయనిర్ణయం వెలువడిన మరుసటి రోజే దేశ రాజధానిలోని విజ్ఞాన్ భవన్‌లో అధికార ప్రముఖుల సమావేశం ఒకటి జరిగింది. ఆరు సంవత్సరాల అనంతరం జరిగిన ఆ తరహా ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కేసుల విచారణలో జాప్యం, విచారణలో ఉన్న ఖైదీల సంఖ్య పెరిగిపోవడం మొదలైన అంశాలను ప్రస్తావించడమే కాకుండా శాసన నిర్మాణ ప్రక్రియలు, కార్యనిర్వాహక వర్గ పాలనా దక్షత గురించి భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ కొన్ని ఇబ్బందికరమైన ప్రశ్నలను లేవనెత్తారు. అయితే అందరికీ తెలిసిన, ఎవరూ బయటకు మాట్లాడని ఒక అంశాన్ని ఆయన సైతం ప్రస్తావించలేదు. కేంద్రంలోని, రాష్ట్రాలలోని మన రాజకీయ నాయకులు చట్టబద్ధ పాలనను, నేర విచారణా వ్యవస్థను పూర్తిగా ధిక్కరిస్తున్న తీరుతెన్నుల గురించి సిజెఐ మాట్లాడనే లేదు. విజ్ఞాన్ భవన్ సమావేశంలో మొదటి వరుసలో కూర్చున్న వారిలో హిమంత బిశ్వ శర్మ ఒకరు. ఆయన, సర్వశక్తిమంతుడైన అసోం ముఖ్యమంత్రి. ఆయనే ఆ రాష్ట్ర హోంమంత్రి కూడా. జిగ్నేశ్ మేవానీ లాంటి ప్రతిపక్ష ఎమ్మెల్యే ఒకరిని అసోం పోలీసులు ఒక అర్ధరాత్రి ఆకస్మికంగా అరెస్ట్ చేసి, గుజరాత్ నుంచి సుదూర కోక్రాఝర్‌కు తీసుకురావడమనేది ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందా? ఆ మాటకొస్తే గుజరాత్‌లో చట్టాలను అమలుపరిచే అధికారులకు తెలియకుండా ఆ పని సాధ్యమవుతుందా? ప్రధానమంత్రికి వ్యతిరేకంగా ట్వీట్ చేసిన శాసనసభ సభ్యుడికి ఒక గుణపాఠం నేర్పేందుకు బీజేపీ పాలనలో ఉన్న రెండు రాష్ట్రాలు పరస్పరం కుట్ర పన్నాయన్నది స్పష్టం. రాజకీయ ప్రతీకారాన్ని తీర్చుకునేందుకై రాజ్యాధికారాన్ని దుర్వినియోగపరిచాయి. అధికార దుర్వినియోగానికి మేవానీ అరెస్ట్ ఉదంతం కంటే స్పష్టమైన నిదర్శనం మరొకటి ఉంటుందా? ఈ విషయంలో శర్మ ఏకైక ముఖ్యమంత్రేమీ కాదు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆయన పార్టీ సహచరుడు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ కూడా అధికార దుర్వినియోగంలో ఘనాపాటీలే. పంజాబ్‌లో భగవంత్‌మాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆప్ అధినేతను విమర్శించిన వారిపై పంజాబ్ పోలీసులు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేశారు. సంభావ్య అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకై కేజ్రీవాల్ మాజీ స్నేహితుడు, తాజా శత్రువు అయిన కుమార్ విశ్వాస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా విజ్ఞాన్ భవన్ సభలో ఉన్నారు. ఆమె ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారిపై ఎడాపెడా కేసులు దాఖలు చేస్తున్నట్టు బెంగాల్ పోలీసులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి, తమను విమర్శించే పాత్రికేయులపై దేశ ద్రోహంతో పాటు క్రిమినల్ కేసులు దాఖలు చేయడం ఒక నిత్య వ్యవహారంగా ఉంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆ సభలో లేరు. అయితే ఆయన ప్రభుత్వం సైతం విమర్శకులను బెదిరించేందుకు పోలీస్ అధికారాలను ఎలా దుర్వినియోగం చేస్తుందీ అందరికీ తెలిసిన విషయమే. నిజానికి, 'ప్రతీకార' రాజకీయాలకు పాల్పడేందుకు తమ అధికారాలను దుర్వినియోగపరచలేదని చిత్తశుద్ధితో ఏ ముఖ్యమంత్రి అయినా చెప్పగలరా? కేంద్ర ప్రభుత్వంలోని వారూ అధికార దుర్వినియోగ ఆరోపణలకు అతీతులా? కానేకాదు. సంభావ్య ప్రత్యర్థులను బెదిరించేందుకు కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోందని ప్రతిపక్షాలు పదే పదే ఆరోపిస్తూనే ఉన్నాయి. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు సమర్థంగా, ప్రభావశీలంగా ఏనాడైనా ఖండించారా? దర్యాప్తు సంస్థలు, ముఖ్యంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వానికి విధేయత చూపుతున్న వారిని వదిలివేస్తుందనే ఆరోపణలు చాలా ఉన్నాయి. దీంతో ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతుందనే కళంకం నుంచి మోదీ సర్కార్ కూడా బయటపడలేకపోతోంది. భారత రాజకీయాలలోని ఈ ప్రతీకార స్వభావం, రాజకీయ నాయకులు పోలీసధికారుల మధ్య అపవిత్ర బంధాలు కేవలం 2014లో మాత్రమే ప్రత్యక్షమవలేదు. కాలంలో వెనక్కి వెళ్ళితే ఇందిరాగాంధీ పాలనలో, ముఖ్యంగా అత్యవసర పరిస్థితి కాలంలో నుంచి ఆ ధోరణులు స్పష్టంగా కనిపిస్తాయి ఎమర్జెన్సీ అనంతరం అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమూ అధికార దుర్వినియోగ ఆరోపణలకు అతీతంగా లేదన్నది కూడా స్పష్టం. రాజకీయ నాయకుల మద్దతుతో పోలీసులు పక్షపాత వైఖరితో వ్యవహరించడం సాధారణమై పోయింది. ఇది చట్టబద్ధ పాలనను ఎంతగా అపహసించాలో అంతగా అపహసిస్తోంది. 2001లో తమిళనాడులో జయలలిత కరుణానిధి మధ్య 'యుద్ధాన్ని' గుర్తు చేసుకోండి. డిఎంకె అధినేతను పోలీసులు తెల్లవారుజామున రెండు గంటలకు పక్క మీద నుంచే బరాబరా లాక్కెళ్లి పోలీస్ వ్యాన్‌లో పడేశారు ఆయనేదో శిక్షపడిన దోషి అయినట్లు! తమిళనాడు లాంటి రాష్ట్రాలలో నాయకుల మధ్య తీవ్ర వ్యక్తిగత వైషమ్యాలు అక్కడి రాజకీయ సంస్కృతిని కలుషితం చేస్తున్నాయిబీ నిస్సిగ్గుగా ప్రతీకార చర్యలకు పాల్పడేందుకు పురిగొల్పుతున్నాయి. నాటికీ నేటికీ తేడా ఏమిటంటే అప్పుడు పరిమితంగా కనిపించే ప్రతీకార రాజకీయ సంఘటనలు ఇప్పుడు సాధారణమైపోయాయి. ఏ రాజకీయ పార్టీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. అన్నీ నైతిక భ్రష్టత్వానికి లోనైనవే. దేశంలో ఎక్కడో ఒక చోట చట్టాన్ని అమలుపరిచే సంస్థలు తమ న్యాయబద్ధమైన పరిధిని మీరి వ్యవహరించిన కేసు వెలుగులోకి రాకుండా ఒక్క వారం రోజులు కూడా గడవడం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే రాజకీయ నాయకుల మద్దతుతో అవి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. జిగ్నేశ్ మేవానీ కేసే బహుశా ఇందుకొక తిరుగులేని ఉదాహరణ. మహారాష్ట్ర ముఖ్యమంత్రి అధికార నివాసం ఎదుట హనుమాన్ చాలిసాను చదువుతామని హెచ్చరించినందుకు ఎంపీ%--% ఎమ్మెల్యేలు అయిన నవనీత్ రాణా దంపతులపై దేశ ద్రోహ ఆరోపణలు బనాయించి జైలుకు పంపడం ఎలా సమర్థనీయం?

గతానికీ వర్తమానానికీ మధ్య మరో వ్యత్యాసం కూడా ఉంది. చాలా న్యాయస్థానాలు తక్షణమే నిర్ణయాలు తీసుకోవల్సిన అగత్యాన్ని ఉపేక్షిస్తున్నాయి. కేసులను సాగదీస్తున్నాయి. విచారణలో జాప్యం చేస్తున్నాయి. లేదా రాజకీయ ప్రయోజనాలను చేకూర్చే వైఖరిని అనుసరిస్తున్నాయి. అధికరణ 370ని రద్దు చేసిన తరువాత జమ్మూ-కశ్మీర్ రాజకీయవేత్తలను మూకుమ్మడిగా అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై ఎలాంటి జాప్యం లేకుండా విచారణ ఎందుకు చేపట్టలేదు? 'జుమ్లా'లాంటి పదాలను ఉపయోగించడంపై విద్యార్థిక్రియాశీలి ఉమర్ ఖాలిద్‌కు సుదీర్ఘ ఉపదేశాలు చేసిన ఢిల్లీ హైకోర్టు అతని బెయిల్ పిటిషన్‌పై శీఘ్ర నిర్ణయం ఎందుకు తీసుకోలేదు? స్టార్ యాంకర్ అర్నాబ్ గోస్వామికి తక్షణమే బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు అంతగా ప్రముఖుడు కాని జర్నలిస్టు సిద్దిఖీ కప్పాన్‌కు న్యాయ ఉపశమనం కలిగించడంలో ఎందుకు విఫలమయింది? 'ఉగ్రవాద' ఆరోపణలపై ఒక కప్పాన్‌ను ఇరవై నెలల పాటు నిర్బంధించేందుకు ఉత్తరప్రదేశ్ పోలీసులను ఎందుకు అనుమతించారు? ఇలా అయితే పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కుకు రాజ్యాంగం ఇచ్చిన హామీలపై మనం ఆశలు వదులుకోవల్సిందే కదా.

రాజ్య వ్యవస్థ దురుద్దేశంతో చేపడుతున్న చర్యలకు ఇప్పుడు పౌరుల నుంచి పటిష్ఠ ప్రతిఘటన ఏమాత్రం కనిపించడం లేదు. ఢిల్లీలోనూ, దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ అల్లర్లు సంభవించిన ప్రాంతాలలో మునిసిపల్ అధికారులు బుల్‌డోజర్లను ఉపయోగించి గృహాలను కూల్చివేస్తున్నారు. న్యాయోచిత ప్రక్రియను ఏమాత్రం అనుసరించడం లేదు. ఈ చట్ట విరుద్ధ చర్యలపై ప్రజలు ఎందుకు ఆగ్రహించడం లేదు? ఇంత అన్యాయాన్ని రాజకీయ, వ్యక్తిగత దురభిప్రాయాల కారణంగా సమర్థిస్తున్న పౌరులు ఎంతో మంది ఉన్నారు. సామాన్య భారతీయుల విషయంలోనైనా లేక మేవానీ, నవనీత్ రాణా లాంటి రాజకీయవేత్తల విషయంలోనైనా చట్టాన్ని ఆ విధంగా నిర్భయంతో ఎట్టి పరిస్థితులలోనూ దుర్వినియోగపరచకూడదు. రాజకీయ యజమానులకు కాకుండా రాజ్యాంగానికి మాత్రమే విధేయులై ఉండి తీరాలనే విషయాన్ని పోలీసులు నిరంతరం జ్ఞాపకం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. తాజా కలం: మేవానీ కేసులో బార్‌పేట న్యాయమూర్తి తీర్పు వెలువడిన వారం రోజులలోనే అసోం హైకోర్టు ఆయన చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధించింది. ఇది అనివార్యంగా కొన్ని ప్రశ్నలకు తావిస్తున్నది: బార్‌పేట జడ్జిని బదిలీ చేయనున్నారా? మేవానీపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు మోపేందుకు సహకరించిన పోలీసధికారులను శిక్షిస్తారా లేక పదోన్నతి కల్పించనున్నారా?

# నా కళ్లలో ఏదో లోపముంది !

నా కళ్లు దేశంలోని ఆకలి చావులను చూస్తున్నాయి.
నీ కళ్లు పరమతం లోని ఆహారపు అలవాట్లను చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని రైతుల ఆత్మహత్యలను చూస్తున్నాయి.
నీ కళ్లు దేశంలోని 600 అడుగుల సర్దార్ వల్లభారు పటేల్ విగ్రహాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని మత కలహాలను చూస్తున్నాయి.
నీ కళ్లు పటంలో లేని అఖండ బారతదేశాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలోని మానభంగాలను చూస్తున్నాయి.
నీ కళ్లు ఆడవాళ్లు ఏ దుస్తులు ధరించాలో అని చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలో జరుగుతున్న కుల దురహంకార హత్యలను చూస్తున్నాయి.
నీ కళ్లు నీ కులం గొప్పతనాన్ని చూస్తున్నాయి.

నా కళ్లు నిర్వీర్యం అయిపోతున్న రాజ్యాంగాన్ని చూస్తున్నాయి.
నీ కళ్లు పోలింగులో ఓడిపోతున్న నీ సినిమా హీరోలను, క్రికెట్ దేవుళ్లను చూస్తున్నాయి.

నా కళ్లు దేశంలో పెరుగుతున్న
నిరుద్యోగాన్ని చూస్తున్నాయి.
నీ కళ్లు అయోధ్యలో కట్టబోతున్న
రామాలయాన్ని చూస్తున్నాయి.



నా కళ్లు ప్రభుత్వ అసమర్థతను
ప్రశ్నించిన జెఎన్‌యు విద్యార్థుల
మీద దుర్మార్గపు దాడులను
చూస్తున్నాయి.

నీ కళ్లు ప్రశ్నించిన గొంతులు పాకిస్తాన్ మద్దతుదారులేమో అని చూస్తున్నాయి.

అవునూ....నా కళ్లలో ఏదైనా లోపముందా?

బహుశా జరుగుతున్న అన్యాయాన్ని చూసినందున నావి దేశద్రోహి కళ్లేమో !!

– అజ్ఞాత కవి

# కార్మికుల అభివృద్ధి,మెరుగైన ఉపాధికి ఇ-శ్రమ్ సహకారం

### నగర కమీషనర్ ఆఫ్ పోలీస్ వి. సత్యనారాయణ



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి :సంఘటిత మరియు అసంఘటిత కార్మికుల నైపుణ్యాల అభివృద్ధికి, మెరుగైన ఉపాధి అవకాశాలను ఇ- శ్రమ్ కార్డు సహాకరిస్తుందని నగర పోలీస్ కమీషనర్ సి.పి. వి. సత్యనారాయ అన్నారు. శుక్రవారం కలక్టరేట్ ఆడిటోరియంలో కార్మికశాఖ మరియు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియోషన్ సంయుక్త అద్వ ర్యంలో నిర్వహించిన అవగహన మరియు నమోదు (రిజిస్ట్రేషన్) కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశంలోని అన్నిరకాల కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత పథకాలను మెరుగ్గా అమలు చేయడానికి ఇ-శ్రమ్ తోడ్పాటునందిస్తుందని, ఈ కార్డు ద్వారా 2 లక్షల రూపాయల ప్రమాద భీమా మరియు కోవిడ్-19 వంటి ఏదైనా జాతీయ సంక్షోభ సమయాల్లో డి.బి.టి ద్వారా కార్మికులకు నేరుగ ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, ఈ ఆర్థిక సహాయాన్ని మద్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకుఖాతాలో జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాము ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సేవలను సిపి ఈ సందర్బంగా అభినందిస్తూ, అసోసియేషన్ వారికి పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఇ శ్రమ్ పై అవగాహన, నమోదు మరియు కార్డుల పంపిణి పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని, కార్మికులు ఆధార్, బ్యాంకు అకౌంట్ నెంబరు మరియ ఫోన్ నెంబర్లు లింక్ తో ఇ -శ్రమ్ కార్డు పొందగలుగుతారని పేర్కోన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఇ-శ్రమ్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అసంఘటిత రంగ కార్మికులు మరియు కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను తీసుకువచ్చాయని అందులో ముఖ్యంగా ఇ-శ్రమ్ అనే పథకాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ, సోషల్ సెక్యూరిటి బోర్డు ఫర్ అనార్గనైజడ్ వర్కర్స్ మరియు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియోషన్ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఇ-శ్రమ్ లో నమోదు చేసుకున్న పలువురు కార్మికులకు ఇ-శ్రమ్ గుర్తింపు కార్డులను అందజేసి, కార్యక్రమంలో అథితులుగా పాల్గోన్న సిపి, జాయింట్ కలెక్టర్ తో పాటు పలువురు అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా ఇండస్ట్రీయల్ మెనేజర్ నవీన్ కుమార్, జిల్లా ఉపాధి కల్పనాధికారి దెవేందర్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారి కోటేశ్వర్లు, జిల్లా ఇశ్రమ్ రిజిస్ట్రేషన్ రిప్రజెంటేటివ్ ఎల్. మాళవిక, నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి



బోనకల్, మే 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందా పురం (ఎల్) గ్రామంలో తెరాస రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించి గ్రామంలో రావూరి నవీన్, రమ్యల కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మరీదు జగన్, బోనకల్ మండల టిఆర్ఎస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ, సర్పంచ్ భూక్యా సైదా నాయక్, తోటకూర వెంకటేశ్వరరావు, కోయినేని ప్రదీప్, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ కెసిఆర్ మత రాజకీయాలకు పరాకాష్ట..!?

### ఓ వర్గానికి మేలు , మెప్పు కోసమే టిఆర్ఎస్ తాపత్రయం..

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్..



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో ఎక్కడా లేని విధంగా, ఓ వర్గానికి మేలు చేకూర్చే విధంగా మత ప్రాతిపదికన ఉర్దూ భాషలో గ్రూప్ వన్ పరీక్షలు రాయడానికి అనుమతి ఇస్తూ జీవో తీసుకురావడం దారుణమని, కేసీఆర్ సర్కార్ మత రాజకీయాలకు ఇది పరాకాష్టగా నిలుస్తుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మండిపడ్డారు. గ్రూప్1 పరీక్షలు ఉర్దూలో రాయడానికి అనుమతినిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, టిఆర్ఎస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి తొత్తుగా మారి మైనార్టీ సంతుష్టికరణ కోసం పని చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మత రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఓ వర్గానికి మేలు చేయడానికి తాపత్రయ పడుతూ మరో వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యంగా ఎప్పుడూ లేని విధంగా ఉర్దూ భాషలో గ్రూప్ వన్ పరీక్షలు రాయడానికి అనుమతిస్తూ కెసిఆర్ ప్రభుత్వం జీవో తీసుకరావడం వెనుక ఉద్దేశం ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో గత ఎనిమిదేళ్లుగా చెలగాటమాడుతున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం, ఎట్టకేలకు ఉద్యోగ ప్రకటన చేసి మళ్లీ తిరకాసు పెట్టె వ్యవహారాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు.

మత భాషా ప్రాతిపదికన పరీక్షలు నిర్వహించడం దేశంలో ఎక్కడా ఇప్పటివరకు జరగలేదని, కెసిఆర్ ప్రభుత్వం ఇట్టి సంస్కృతికి ఆజ్యం పోయడం ఆ వర్గ మెప్పు కోసమేనని మండిపడ్డారు .ముస్లిం ఓటు బ్యాంకు కోసం కెసిఆర్ మత రాజకీయాలు చేస్తూ, ఉర్దూ భాషలో పరీక్షలు నిర్వహించడానికి జిఓ తీసుకురావడం సిగ్గుచేటన్నారు. ఉర్దూ భాషలో పరీక్షల నిర్ణయాన్నికెసిఆర్ ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్ తెచ్చినా ఉర్దూ పరీక్షల నిర్వహణ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే బీజేవైఎం నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, నిరుద్యోగులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, టిఆర్ఎస్ ప్రభుత్వం జీవో ఉపసంహరించుకునే వరకు బీజేవైఎం అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాయత్రి, జిల్లా కార్యదర్శి నికేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్, జోన్ అధ్యక్షులు అశోక్,అనిల్,ఉపాధ్యక్షులు వినయ్ లు పాల్గొన్నారు..

## నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధంగా ఉంచాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 06 మే ప్రజా పాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 8వ విడత హరితహారంకార్యక్రమానికి అన్ని నర్సరీలలో లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం బొమ్రాసిపేట మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ హరితహారం నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీ నిర్వహణ బాగున్నదని గ్రామ కార్యదర్శిని ప్రశంశించారు. గ్రామ పంచాయతీకి అవసరమైన 11 వేల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని గ్రామ కార్యదర్శి కలెక్టర్ కు తెలియజేసారు. నర్సరీ నిర్వహణపై కలెక్టర్ సంతృప్తి వ్యక్త పరిచారు. హరితహారంలో ఈసారి గ్రామంలో ప్రధాన రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పట్టాలన్నారు. 8వ విడత హరితహారం లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మల్లారెడ్డి, అడిషనల్ పిడి సరళ, గ్రామ కార్యదర్శి రవీందర్, ఎంపీవో పాండు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



జన్నారం రూరల్, మే 06, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం నుంచి వరంగల్ లో నిర్వహించే రైతు సంఘర్షణ సభను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెడమ బొజ్జు పిలుపు మెరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు. మండల కేంద్రం నుంచి బయలుదేరడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రబుదాస్ శుక్రవారం అన్నారు, వరంగల్ జరిగే కాంగ్రెస్ సభకు ముఖ్య అతిథిగా రాహుల్ గాంధీ హాజరైతరని పెద్ద ఎత్తున నాయకులు, కార్యాకర్తలు, రైతులు పాల్గొనాలని అయవ కోరారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, జిల్లా కార్యదర్శులు మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, మండల వైస్ ప్రెసిడెంట్ అంబడిపెల్లి మహేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బీనవేని రాజన్న,వార్డు నెంబర్ గంగన్న, మండల కార్యదర్శి లకావత్ తిరుపతి, మైనార్టీ అధ్యక్షుడు వాసీమ్ పటేల్, సీనియర్ నాయకులు అల్లం లచ్చన్న, నర్సింగ్ రావ్, ప్రచార కార్యదర్శి అజార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజ్జు, హేమంత్ చారి, సోహైల్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయం కోసం ఎదురు చూపు



జన్నారం రూరల్, మే 06, ప్రజ్ఞాపాలన : మంచిర్యాల జిల్లా బేలంపల్లి మండలం చాకపల్లి (రాళ్లపేట్) గ్రామంలో చోప్పారి కవిత భర్త చోప్పారి అశోక్ నిరుపేద కుటుంబమునకు చేంది కూలిపని చేస్తూ, ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు వారిలో ఇద్దరు పాపలు ఒక బాలుడు మూడు సంవత్సరములు లోపు వుండి జీవనం కోనసాగిస్తూన్న సమయంలో చోప్పారి కవిత కు గత రెండు సంవత్సరముల ఆరోగ్యం రెండు కిడ్నీలు సహకరించక పోవడంతో చల్మాడ అనందరావు, కేల్మిని, దవాఖాన కరీంనగర్, మ్యాటర్నీటీ దవాఖాన సూర్యా డయాగ్నోస్టిక్స్ హన్మకొండ, యశోద దవాఖానలో పదిహేను లక్షల వరకు ఖర్చు పెట్టి కవిత ప్రాణము నిలుపుకోవడం జరిగిందని వారు అన్నారు, సిఎం రీలీస్ మూడు లక్షలు వచ్చినవి అ డబ్బులు కుడా సరిపోవడం జరుగలేదు, గత డిసెంబర్ నుండి చోప్పారి కవిత కు డైయలాసిస్ నిమ్స్ దవాఖాన డాక్టర్ చేస్తూ వున్నా శారీరం సహకరించక నాలుగు స్థానలలో చెయ్యి, మేడ కూడి ఎడమ, కాలుతోడ, అపారేషన్ పేల్ అవ్వడం జరిగింది, ఇప్పుడు పోట్టం ద్వారా డైయలాసిస్ జరుపవలెనని నిమ్స్ వైద్యులు అపారేషన్ చేశారు, ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని నిమ్స్ దవాఖాన డాక్టర్ తెలిపారు, ఇక డబ్బులు పేట్టలేక ధీనా స్థితిలో వున్నారు, నిమ్స్ ఇన్సిట్యూట్ మెడికల్ సైన్స్ పంజ్జగూట్టా హైదరాబాద్ వైద్యులు ఒక కిడ్నీ వేసుకోవాలని కవితకు సూచించారు, ఎవరైనా దాతలు వుంటే సహయం చేయాగలరని వారు కోరుతున్నారు, చోప్పారి కవిత భర్త చోప్పారి అశోక్ సెల్ నెం, 6304727188 కు గూగుల్ ప్లే ద్వారా డబ్బులు చేయాగలరని వేడుకుట్టూన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది



మల్కాజ్గిరి జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి) : మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ రామానుజ స్వామి వారి దేవస్థానం నందు జరుగుతున్న రామానుజ స్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వసంతోత్సవం ,రథోత్సవం కార్యక్రమాలు దేవస్థాన కమిటీ వారు ,గ్రామ పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మేడ్చల్ జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సాబేర్ అలీ, ఆలయ కమిటీ సభ్యులు గోమారం శ్రీనివాస రెడ్డి, నరేంద్ర చారి, శ్రీ గోమారం రమణా రెడ్డి, గ్రామ సర్పంచ్ గరిశల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ పెంటమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్ గౌడ్, రఘుపతి రెడ్డి, గణేష్ యాదవ్, శివ కుమార్, నరసింహా రెడ్డి ,కార్తీక్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి,రవితేజ, సందీప్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



మధిరమే 6 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు మొదటిగా మధిరాలోని హెూసన్నా చర్చ్ నందు జరుగుతున్న అల్లూరు శ్రీనివాసరావు కుమార్తె మహిమ, నరేంద్ర ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో గుండ్ల మరియమ్మ కుమార్తె ఇందు వివాహ వేడుకకు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో టీఆరెఎస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు , సులోమన్ , రత్న కుమార్ , కూరపాటి సునీల్, గుండ్ల రత్నబాబు, సలీం, ప్రసాదరావు , కోట శామ్యూల్, చాట్ల వెంకటేశ్వర్లు , చింతిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఉపాధిహామీ కూలీల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి :కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం రాయికంటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ఉపాధిహామీ కూలీల సమస్యలపై జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సుకు రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ హాజరవుతారని తెలిపారు. గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పర్యటనలు చేస్తున్నామని ఉపాధి కూలీలకు నెలల తరబడి కూలీ డబ్బులు ఉన్నాయని, పెండింగ్ లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని పనిప్రదేశాల్లో నీడ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎండలో కష్టపడి పనిచేస్తున్నప్పటికి కూడా వందరూపాయల మించి రావడం లేదని కూలీలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 333 జీఓ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి గుడికందుల సత్యం, ఉపాధ్యక్షులు మాతంగి శంకర్, రాయి కంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కవ్వం పల్లిఅజయ్, కాల్వసురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు బస్సు సౌకర్యం

### వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్ కుమార్




వికారాబాద్ బ్యూరో 06 మే ప్రజా పాలన : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులకు బస్ సౌకర్యం ఏర్పాటు చేశామని వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల చిరునామాలు తెలుపుతూ శుభాభివందనాలు తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులకు ఉదయం 8:30 కి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక బస్లకు ఇంటర్ ఎగ్జాం స్పెషల్ అని బోర్డ్ లు పెట్టించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జివికెరెడ్డి, సుదర్శన్, మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 06( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రము ప్రారంభించినారు,ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి కంఠం భారతి,సొసైటీ చైర్మన్ బద్దం గోపి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పొనకంటి చిన్న వెంకట్, సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం,ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న,నాయకులు నేమురి సత్యనారాయణ,కంఠం రమేష్,దశరథం,వేముల సుగుణాకర్ రావు , రమేష్ , నర్సయ్య, గంగాధర్, పాల్గొన్నారు.

## కొణిజర్ల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్




కొణిజర్ల ప్రజాపాలన ప్రతినిధి : కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్? నిర్వహణ, పోలీసుల పనితీరు,పరిశీలించారు. స్టేషన్? రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల అంశలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.నేరాల నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, గంజాయి వంటి మత్తు పధార్థాల అరికట్టడానికి స్థానిక యువతను చైతన్య పరిచేందుకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలపై వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా విధినిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించిచేందుకు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంపై,5%౦% ఇంప్లిమెంట్ పై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని అదేశించారు


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కోన.నరసింహారావు | - | మధిర రూరల్ | - | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9666027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |


## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమే లక్ష్యం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**





వికారాబాద్ బ్యూరో 0 6 మే ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తయారు చేసిన అంచనాల ఆధారంగా చేపట్టనున్న పనులను కలెక్టర్ అధికారులతో కలసి పరిశీలించి పలు సలహాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలకు అవసరమైన 10 అదనపు తరగతి గదులను జి ౦1 పద్దతిలో క్రింద 5 పై అంతస్తులో 5 గదులను నిర్మించాలని సూచించారు. భోజనశాలను పాఠశాల పాత భవనముపై నిర్మించాలని సూచించారు. ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు అవసరమైన పక్కా మరమ్మత్తులు చేపట్టాలన్నారు. మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పాత కిచెన్ షెడ్ ను తొలగించి అదే స్థానంలో కొత్తగా నిర్మించాలన్నారు. అలాగే పాఠశాలలో కొత్తగా ఆకర్షణీయమైన ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు అమర్చాలన్నారు. ప్రస్తుతం తయారు చేసిన అంచనాల నివేదికను కలెక్టర్ పరిశీలించి, ఎక్కువ డబ్బులు ఖర్చు చేయకుండా అంచనాల నివేదికను వెంటనే సవరించి కొత్త అంచనాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉన్నందున త్వరగా పనులు చేపట్టి పునఃప్రారంభం అయ్యే నాటికి అన్ని హంగులతో పాఠశాలను ఆధునీకరించి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, మండల స్పెషల్ ఆఫీసర్ విమల, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంరెడ్డి, సహాయ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి : కరీంనగర్ కమిషనరేట్ ప్రాంతాలలో ఇసుక మాఫియా పై పోలీసు దాడుల పరంపర కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం అర్ధరాత్రి స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ విభాగాలకు చెందిన పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక అక్రమ రవాణా పాల్పడుతున్న 5 ట్రాక్టర్లు,3 లారీలు, ఒక మినీ ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. పైన పేర్కొన్న విభాగాలకు చెందిన పోలీసులు 8 బృందాలుగా ఏర్పడి చొప్పదండి, ముగ్ధంపూర్, బొమ్మకల్, మానకొండూరు ప్రాంతాల్లో అర్ధరాత్రి నుండి తెల్లవారు జాము వరకు దాడులు నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వాహనాలను స్వాధీనం చేసుకుని సదరు వాహనాల డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేయడం చేశారు.ఈ దాడుల్లో స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ విభాగాలకు చెందిన ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్,మల్లయ్య, సృజన్ రెడ్డి లతో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతులు పొందాలి

ప్రభుత్వం చే గుర్తించబడిన ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం ద్వారా అనుమతులు పొందిన వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని,దీనికి విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా కు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పోలీసులు తేల్చి చెప్పారు. స్పష్టం చేశారు.ఈ దాడులు ప్రతిరోజు కొనసాగుతాయని పోలీసులు . దాడుల సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా సైరన్ బిగించి ఉన్న మానకొండూరు కు చెందిన బాషబోయిన అరుణ్ తో పాటు తన కారు ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకుని సదరు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు.అనధికారిక వాహనాలకు ఎలాంటి సైరెన్ బిగించరాదని కూడా నిబంధన విధించారు.

## శ్రీ శ్రీ ఆదిశంకర చార్యులు, శ్రీ రామానుజ చార్యులు బసవేశ్వరుల జయంతి ఉత్సవాలు



కరీంనగర్,మే 6 ప్రజాపాలన ప్రతినిధి :సామాజిక సమరసత వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకర చార్యులు, శ్రీ రామానుజ చార్యులు బసవేశ్వరుల జయంతి. ఉత్సవాలను జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల రమేష్ రెడ్డి అధ్యక్షతన కమలశ్రీ అపార్ట్మెంట్ మంకమ్మ తోటలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ శ్రీ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ. ఆదిశంకరాచార్యులు కారణజన్ములు అని వీరు కేరళలో రాష్ట్రంలోని కాలడి గ్రామం నుండి కాశ్మీర్ వరకు గుజరాత్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు దేశమంతటా పాదసంచారిగ సమరసత భావాలను వ్యాపింపజేశారు. అలాగే శ్రీ రామానుజాచార్యులు మానవాళికి ఇచ్చిన సందేశంను సాంప్రదాయకంగా కొనసాగుతూ ఆచార వ్యవహారాలు సామాజిక పునరుద్ధరణకు వాటిని గుర్తించి సమాజ శ్రేయస్సుకై వాటిని మానవాళికి అందించడం ఆచార్యుని ప్రథమ కర్తవ్యం అని చెప్పారు. అలాగే బసవేశ్వరుడు దృష్టిలో కులాలు ఉప కులాలు లేవు మానవులందరూ ఒక్కటే అని చెప్పారు. ఈ ముగ్గురు మహానుభావులు సమాజంలో కుల వ్యవస్థ అంతరించి పోవడానికి అందరి మధ్య సమన్వయం సాధించడానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమరసత భావాలతో కూడిన సమాజం ఏర్పాటుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా శ్రీ బండారు వెంకయ్య గౌడ్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్. శ్రీ గోరి నరసయ్య రిటైర్డ్ ఆర్డివో గారు. శ్రీ తుమ్మల శ్రీరామ్ రెడ్డి గారు. జిల్లా కన్వీనర్ బోయిని పురుషోత్తం గారు.జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ %ఎ% అచ్యుత్ రెడ్డి గారు. శ్రీ %స్ర% జగన్ గారు మరియు శ్రీ పెంచాలా శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గారు. కార్యదర్శులు శ్రీ సల్వాజి మధుసూదన్ రావు. శ్రీ దావు సంతోష్ కుమార్ మరియు సామాజిక వేదిక కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ 2022 ఎంపిక పోటీలు




మంచిర్యాల బ్యూరో, వేం 6, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల నందు యోగ ఒలంపియాడ్ భాగంగా 6,7,8 తరగతులు ఒక విభాగం మరియు 9,10 తరగతులు ఒక విభాగం గా ప్రభుత్వ ,జిల్లా పరిషత్ మరియు ఎయిడెడ్ పాటశాలల బాల, బాలికలకు మంచిర్యాల జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో లో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మంచిర్యాల జిల్లా స్థాయి యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లు అధ్యక్షులు గా వ్యవహరించారు. యెస్.ఓ. 2 శ్రీనివాస్ జెడ్.పి.హెచ్.యెస్. బాయ్స్ హై స్కూల్ ఇంచార్జి హెచ్.ఎమ్.వేణు గోపాల్ , యోగ గురువు విజయ్,యోగ మాస్టర్లు ముక్త వేణు గోపాల్ ,కోడూరి శ్రీనివాస్ ఫిట్నెస్ సెంటర్ మంచిర్యాల లక్ష్మణ్, శ్రీనివాస రెడ్డి , తుల ఆంజనేయులు జిల్లా పి.యి.టి సంఘం అధ్యక్షులు, సిరంగి గోపాల్, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా పి.యి.టి ఎ. తిరుపతి మరియు పి.యి.టి. ఎ. సాంబమూర్తి వ్యవహరించారు. ఈ పోటీలలో ఎంపిక అయిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగ ఒలంపియాడ్ పోటీలలో మంచిర్యాల జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న బాల,బాలికలకు ఓం అష్టోత్తర యోగ పీట్ మంచిర్యాల వారు మజ్జిగ మరియు ఫిట్నెస్ సెంటర్ మంచిర్యాల వారు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఎంపికైనా విద్యార్థులు.6,7,8 తరగతుల విభాగంలో ఓ. శ్రీనిత ,టి. లక్ష్మీ శరణ్య, కె.శ్రుతి, ఉప్పు వైష్ణవి, యు. వైష్ణవి, కె.అభిలాష్ , ఎ. అభిలాష్, .బాలాజి 9,10 తరగతుల విభగం యెస్.మల్లీశ్వరి, డి.శ్రీహర్షిణి పి.మధురిమలు సెలక్ట్ అయ్యారు.

## కొత్తగడిలో స్మశాన వాటిక ప్రహరీగోడ నిర్మాణం

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 06 మే ప్రజాపాలన : మనిషి చివరి మజిలీ ( వైకుంఠ ధామం ) నివాస స్థలానికి రక్షణ గోడ అత్యంత ఆవశ్యకమని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డుకు సంబంధించిన కొత్తగడిలో 8 లక్షల నిధులతో వైకుంఠధామం ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుంది అన్నారు. అనంతరం కాలనీలో పర్యటిస్తుండగా సైడ్ డ్రైనేజ్ పైభాగం పగిలి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన చైర్ పర్సన్ సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రాజమల్లు, టిఆర్ఎస్ నాయకులు ఈశ్వర్, డిఈ రామ్ కిషన్, ఏఈ రాజ్ కుమార్, స్థానిక నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి: వికారాబాద్ ఎంపిడిఓ మల్ల సత్తయ్య



వికారాబాద్ బ్యూరో 0 6 మే ప్రజాపాలన : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని వికారాబాద్ ఎంపిడిఓ మల్ల సత్తయ్య హితవు పలికారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎంపిడిఓ మాట్లాడుతూ మైపాల్, రాములు రైతుల పొలాల్లో మళ్లింపు కాలువలు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మొత్తం 192 మంది ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్నారని పేర్కొన్నారు. పనులు చాలా బాగా చేస్తున్నారని కూలీలను ప్రశంసించారు.వీరికి పూర్తి వేతనం వచ్చేటట్లుగా చేయాలని టిఎ ఝాన్సీలక్ష్మిని ఆదేశించారు. గ్రామంలోని మేట్ లో ఉపాధి హామీ పనులను పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, నవీన్ లు సక్రమంగా నిర్వహించేందుకు వెన్నంటి ఉండి పరిశీలించడం అభినందనీయమని కొనియాడారు. నారాయణపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్స్ ను పరిశీలించారు. మొత్తం 8 వార్డులకు గాను రైతు వేదికలో నాలుగు పోలీస్ స్టేషన్లు, ప్రాథమిక పాఠశాలలో 2 పోలింగ్ స్టేషన్లు, అంగన్వాడి సెంటర్ లో ఒక పోలీగ్ స్టేషన్, లైబ్రేరీ భవనంలో ఒక పోలింగ్ గ్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నవని తెలిపారు.

## కేకేడి ఫౌండేషన్ ద్వారా మధిర ప్రజలకు అందుబాటులోకి రానున్న అంబులెన్స్ సేవలు




మధిర మే 6 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు వైయస్సార్ ఉచిత వ్యాయాను సౌకర్యం ఆర్ కెఫౌండేషన్ రెస్క్యూ టీం కు అప్పగింత. మధిర నియోజకవర్గ ప్రజలకు కేకేడి ఫౌండేషన్ ద్వారా త్వరలో ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు వైయస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ దొంతమాలవైయస్సార్ఓ ప్రకటనలో తెలిపారు.ప్రమాద బాధితులు,రోగులు అత్యవసర సమయాల్లో వైద్య సహాయం పొందేందుకు నియోజకవర్గ ప్రజలు ఈ అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.మధిరలో తమ ఫౌండేషన్ ద్వారా సేవాకార్యక్రమాలు అందిస్తున్న ఆర్ కె ఫౌండేషన్ రెస్క్యూ టీంకు ఈ అంబులెన్స్ ను అప్పగించనున్నట్లు కేకేడి తెలిపారు.

## మరణించిన రైతు కుటుంబానికి సహకార సంఘం చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి 15 వేలు ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 6 ప్రజాపాలన ప్రతినిధి: ఉప్పర్ గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ద్వారా సీతారాం పేట గ్రామానికి చెందిన రైతు చీన్న యగారీ విజయమ్మ దర్శన్రెడ్డి రైతు మరణించినందున వారి కుటుంబానికి సహకార సంఘం నుండి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బొమ్మకంటి అశోక్, మేడిపల్లి పుల్లయ్య,, సీఈవో బోస్ పెల్లి గణేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

భీమనాతి గంగారాం పట్వారీకి పెద్దమ్మ కొడుకు అయిన వనమాల సహదేవ్ నాన్న వనమాల లక్ష్మీరాజం ధర్మపురిలో ఆయుర్వేద మందుల షాపు పెట్టాడు. దాన్ని సహదేవ్‌ను చూసుకొమ్మని చెప్పాడు. సహదేవ్ ధర్మపురి సమీపంలోని రాజారంలో ఆర్ఎంపి ప్రాక్టిస్ చేస్తుండేవాడు. అప్పటికే మూడు తరాల ప్రకారం వరుసకు బావ అయిన దాసరి శ్రీరాములు అనగా ప్రభాకర్ మేనమామ ధర్మపురిలో సైకిల్ ట్యాక్సీ, బీడీల కంపెనీ నడిపిస్తున్నాడు.

నేను ఒక కొత్త వూరికి వెళ్లి జీవిస్తూ పదిమందిలో గౌరవం పొందుతూ స్నేహాలను పొందుతూ బతకడమనేది ధర్మపురిలో మొదలైంది. ధర్మపురిలో వున్నప్పుడు కులంపట్ల చిన్నచూపు అనేది ఏమిటో మొదటిసారిగా తెలిసివచ్చింది.

నా క్లాస్‌మేట్స్ ఉప్పులంచ శంకర్, ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా రిటైరైన ప్రొఫెసర్ పి.జయప్రకాష్‌రావు, బి.ప్రభాకర్, చెన్న అనంతం, ఈశ్వరప్రసాద్, నాగేందర్, ప్రభాకర్‌రావు, కప్పల దామోదర్, ఊటూరి ఉమాపతి తదితరులు డిగ్రీ ఫైనల్ చదువుతున్నప్పుడు యేడాది విద్యాసంవత్సరం నష్టపోయారు. డిగ్రీ నాలుగేండ్లు చదివారు. వారితోపాటు తెలుగు యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ అనుమాండ్ల భూమయ్య, రిటైర్డ్ లెక్చరర్ సాహితీవేత్త గంద్ర లక్ష్మణరావు తదితరులు కూడా జగిత్యాలలోనే చదువుతుండేవారు. వీరంతా ఒక విద్యా సంవత్సరం కోల్పోయారు.

ధర్మపురిలో ఉన్న కాలంలో ఏక కాలంలో ఐదారు రకాల పనులు చేశాను. ఒకటి డీఓఎల్ చదవడానికి సాయం కళాశాలలో చేరడం. రెండవది స్వయం ఉపాధి కోసం డైలీ న్యూస్ పేపర్ల ఏజెన్సీలు తీసుకొని పేపర్ ఏజెంట్‌గా పని చేయడం. మూడవది బీడీ కంపెనీలో బీడీలు చెకింగ్ చేసే పని చేయడం. నాల్గవది కవి సమ్మేళనాలు నిర్వహించడం. ఐదవది ఆర్ఎస్ఎస్ శాఖను నిర్వహించడం. ఆరవది గోదావరి నదిలో నిత్యం ఇసుక తిన్నెల్లో ఆడుకోవడం, పాడుకోవడం, స్నానాలు చేయడం, స్నేహితులను కలుసుకోవడం.

స్వాతంత్ర్యానంతరం పుట్టిన కొత్త తరానికి నూతన అవకాశాలతో పాటు నూతన సమస్యలు, నూతన ఉద్యమాలు, నిరుద్యోగ సమస్య, నూతన భావజాలాలు వారివెంటే సాగాయి. 1953లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, 1956లో ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణాను కలవపవద్దని ఉద్యమం 1962లో ఇండియా చైనా యుద్ధ సంక్షోభం. 1964 మే 27న ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చనిపోవడం. తాత్కాలిక ప్రధానిగా గుల్జారీలాల్ నంద పనిచేయడం. ఆ తర్వాత ప్రధానమంత్రిగా లాల్ బహదూర్ శాస్త్రి కావడం. 1965లో విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు ఉద్యమం కొనసాగడం. జాతీయ స్థాయిలో ఇండియా పాకిస్థాన్ యుద్ధం జరగడం. 1966 జనవరిలో రష్యాలో, పాకిస్థాన్‌తో ఇండియా చర్చలకు వెళ్ళిన లాల్‌బహదూర్ శాస్త్రి చనిపోవడం. మరోసారి గుల్జారీలాల్ నందా తాత్కాలిక ప్రధాని కావడం. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తరపున ఇందిరాగాంధీ ప్రధానమంత్రి కావడం, సీనియారిటీ ప్రకారం మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రి కావలసి ఉండగా, కామరాజ్‌నాడార్ పథకం అంటూ తెచ్చి సీనియర్లను తప్పించాడు. ఇందిరాగాంధీ ఎన్నికను సుగమం చేశాడు. కాంగ్రెసు సీనియర్లు దాంతో గుర్రుగా ఉన్నారు. 1967లో కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. సగం రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. బిహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, బెంగాల్, కేరళ మొదలైన రాష్ట్రాల్లో ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చాయి. 1968 నుంచి తెలంగాణాలో నిరుద్యోగ సమస్య పెరిగి పెరిగి 1968లో ఆంధ్రా గోబ్యాక్, 1969లో జై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సాగాయి. వీటన్నిటి ప్రభావాలు మావంటి యువతరం మీదుగా ముద్రలు వేస్తూ వెళ్ళాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## భూసార పరీక్ష పుడమికి రక్ష వ్యవసాయ విస్తరణ అధికారి నాగిని నాని సాయి



బోనకల్, మే 6 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధి లోని మోటమర్రి గ్రామంలో క్షేత్ర స్థాయిలో భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాల సేకరన విధానం, భూసార పరీక్షల వలన లాభాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలంలో నీరు నిల్వ ఉన్నచోట, ఎరువులు వేసిన చోట, చెట్ల నీడ ప్రాంతంలో,గట్ల దగ్గర,కంచెల దగ్గర నమూనాలను సేకరించరాదని, సాధారణంగా మట్టి నమూనాలను ఒక పంట పండించే భూముల్లో ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలలో, రెండు పంటలు పండించే భూముల్లో అయితే మే నెలలో సేకరించడానికి నేలలు అనువుగా ఉంటాయని అన్నారు.ఒక మట్టి నమూనా తీయదలచిన పొలంలో 10 నుంచి 12 చోట్ల మట్టిని సేకరించాలని,నేల పై భాగంలోని చెత్త,చెదారం తీసివేసి పారని ఉపయోగించి వీ ఆకారంలో 6 అంగుళాలు(15 సెం మీ) లోతు గుంత తీయాలని,గుంత పై నుండి దిగువకు ఒకే మందం లో పలుచని పొర వచ్చే విధంగా మట్టిని సేకరించాలి.ఈ విధంగా పొలంలో అన్ని చోట్ల సేకరించిన మట్టిని గోనెపట్టా లేదా పాలిథీన్ షీట్ మీద వేసి మట్టిగడ్డలను చిదిమి చతురస్రాకారంగా చేసి నాలుగు బాగాలుగా విభజించాలని, చతుర్విభజన పద్దతి(క్వార్టరింగు టెక్నిక్) ఆధారంగా సుమారు 1/2 కేజీ మట్టిని శుభ్రమైన గుడ్డ సంచి లేదా పాలిథీన్ కవర్ లో సేకరించాలి అని రైతులకు వివరించారు.భూసార పరీక్షా ఫలితాల ద్వారా పంటలకు వినియోగించే ఎరువుల మోతాదు నిర్ణయించటమే కాకుండా సమ పాళ్లలో వాడుకొని మృత్తిక సంరక్షణకు తోడ్పడుతూ ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో గుడిద కృష్ణారావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభకు బయలు దేరిన మధిర మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు



మధిర మే 6 ప్రజా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్ళిన పట్టణ మండల అధ్యక్షుడు తెలిపారుసందర్భంగా వారు మాట్లాడుతూఈరోజు సాయంత్రం జరిగే రాహుల్ మహాసభకు భారీ ఎత్తున స్వచ్ఛందంగా తరలి వెళ్లారుఅందరికీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారురైతాంగ సమస్యలే ప్రధాన అజెండాగా జరగబోయే సభకు కాబోయే భావి భారత ప్రధాని లిరాహుల్ గాంధీలి విచ్చేయుచున్నరూ. మధిర శాసనసభ్యులు గౌరవనీయులు లిమల్లు భట్టి విక్రమార్కలి ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ లో జరిగే లిరైతు సంఘర్షణ సభలి కు.. మధిర పట్టణ మండలం నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం సెట్టి కిషోర్, మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలివేరు బుచ్చి రామయ్య,మండల యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్,టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్.. మొదలగువారు బస్సులో బయలు దేరి వరంగల్ వెళ్లారు అదేవిధంగా గ్రామ సర్పంచులు అనుబంధ సంఘాలు భారీగా కారు ర్యాలీతో రాహుల్ బహిరంగ సభకు తరలింపు వెళ్లారు ఈ కార్యక్రమంలో రామారావు కిరణ్ సర్పంచ్ చిట్టి బాబు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుకొండా దేవయ్య కు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు



మధిరమే 6 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా నియోజకవర్గ పరిధి లో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఏకగ్రీవంగా తీర్మానంతోఎన్నికైన అధ్యక్షుడు నియోజక వర్గ సభ్యులు అభిమానులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్ష పదవికి హైదరాబాద్ లోని ఇంపీరియల్ గార్డెన్ పంక్షన్ హల్ లో ఈరోజు ఎన్నిక జరుగుతుంది. గత ఇరవై సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపులకు అనేక రకాలుగా సేవలు అందించు చున్న కొండా దేవయ్య కు సంపూర్ణ మద్దతు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని వారు తెలిపారు ఎన్నికైన అధ్యక్షులకు అభినందనలు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంఘం నాయకులు పారా నాగేశ్వరరావు, ఆకుల గాంధీ,కలిశెట్టి విజయకుమార్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ళ క్రిష్ణ, మాధురి మధు, ఉపాధ్యాయుల ప్రకాశరావు,కేదాస్ నర్సయ్య, గుండ్లపల్లి శేషగిరిరావు,మాటేటి రవి, నాగసాయి శేఖర్, రామిశెట్టి క్రిష్ణయ్య, గొట్టం శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,సాధం కొండలరావు,కామిశెట్టి శ్రీనివాసరావు,దేవిశెట్టి క్రిష్ణ, మద్దిరాల సంజీవయ్య,కంచర్ల చంద్రమోహన్,యడ్ల సాంబయ్య, ముత్యాల చంద్రమెహన్,కోరం ఉప్పలయ్య, గంధం రవీందర్,ఆకుతోట ఆదినారాయణ, మేకల రమేష్, రంగు రామారావు,కొచ్చెర్ల శీతరామారావు,బొలిశెట్టి సతీష్ తదితరులు కొండా దేవయ్య కు మద్దతుగాఎన్నికైన అధ్యక్షులకు నియోజకవర్గ పరిధిలో మున్నూరుకాపు సభ్యులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగిశెట్టి కోటేశ్వరరావు బూస కోటేశ్వరరావు వాసంశెట్టి కోటేశ్వరరావు దేవరపల్లి సుబ్రహ్మణ్యం చిట్టిబబు సర్పంచ్ ఎర్రా నాగేశ్వరరావు ఆవులు కిరణ్ ఏపీకె సూరం శెట్టి కిషోర్ కొతారి రాఘవ చలమల శ్రీనివాసరావు ఓంకార్ అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి మున్నూరు కాపు నాయకులు అభినందనలు తెలియజేయడం జరిగినది.

## యోగాసనాలతో సుఖప్రసవం

### స్త్రీలకు పౌష్టికాహారం ఆవశ్యకత
### ఔషధ మొక్కల పెంపకం ప్రాధాన్యత
### సిద్దులూరు ఉచిత వైద్య క్యాంపు ఇంచార్జి డాక్టర్ సునీత



వికారాబాద్ బ్యూరో 06 మే ప్రజాపాలన : స్త్రీలు యోగాసనాలతో సుఖప్రసవం పొందవచ్చని సిద్దులూరు ఉచిత వైద్య క్యాంపు ఇంచార్జి డాక్టర్ సునీత అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ కే ఆర్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ మెడికల్ కళాశాల ఎర్రగడ్డ హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం వలన తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టిక ఆహారం ఆవశ్యకత గురించి స్త్రీలకు అవగాహన కల్పిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానంగా స్త్రీలు రక్తహీనత గర్భసంచి సమస్యలు రొమ్ము క్యాన్సర్ సుఖప్రసవం వంటి సమస్యలతో బాధ పడతారని వివరించారు. సిద్దులూరు ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, రక్తహీనత వంటి వాటిని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు ఔషధ మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి చి అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అశ్వగంధ, కలబంద, వేప ( నింబ ), తెల్లమద్ది ( అర్జున ), శంఖం పువ్వులు, ముష్టి పంట ఆకులు, తుమ్మ, వావిలి, ఆముదం, మునగ, సీతాఫలం, తుత్తురు, పల్లేరు, నల్లేరు వంటి ఔషధ మొక్కల పెంపకం అత్యంత ఆవశ్యకమని వివరించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ జగదీశ్వర్ చారి డాక్టర్ మధుకర్ రావు డాక్టర్ తేజ డాక్టర్ మృదుల డాక్టర్ మహేశ్వరి డాక్టర్ గోపాల్ డాక్టర్ జలాలుద్దీన్, శంకరమ్మ, పాపమ్మ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధన పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 06(ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వర్ష కొండ గ్రామంలో సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తా కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం రోజున సంస్థ కో-ఆర్డినేటర్ నవ కాంత్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని అందించినట్లు తెలిపారు అవసరమైన వారికి 50 శాతం సబ్సిడీతో కుట్టుమిషన్లు ఇవ్వనున్నట్టు తెలిపారు అవసరమున్న వారికి బ్యాంకు రుణాలు కూడా ఇప్పిస్తామని తెలిపారు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,ఎండి ఫరీద్, శీలంలలిత, సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం,ఉప సర్పంచ్ మంగిలిపల్లి లక్ష్మణ్, వార్డ్ నెంబర్ చెక్కిళ్ల దశ గౌడ్, మరియు సాధన ఫౌండేషన్ మండల సూపర్వైజర్ బెజ్జారపు పూజ మరియు మహిళలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



మధిర మే 6 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీపరిధిలో శుక్రవారం నాడుమధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కోశాధికారి కోన నరసింహారావు సతీమణి కోన లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల నిరాశ్రయులకు ఆకలితో ఇబ్బంది పడుతున్న వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు పేదలకు అన్నదానం చేయడం వల్ల అన్నం పరబ్రహ్మ స్వరూపం నాకు తోచింది నలుగురు పేదలకు సాయం చేయాలని అనుకోని ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని వారు తెలిపారుఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి విజయ్ రాజు వీరబాబు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు



వికారాబాద్ బ్యూరో 06 మే ప్రజాపాలన :జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిద్దార్థ, గౌతమి జూనియర్ కళాశాలలను జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 6 మే 2022 నుండి ఈ నెల 23 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 17,565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారని, ఇంటర్ మొదటి సంవత్సరం 9,350 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 8,215 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారని తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఒక్క నిముషం కూడా ఆలస్యం కాకుండా సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. జిల్లా మొత్తంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## బాలికలపై హత్యచారాలు ఆపాలని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు విగ్నేష్ డిమాండ్



ఇబ్రహీంపట్నం మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి:నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం బోదాస్ పల్లి గ్రామానికి చెందిన వడ్డెర కుటుంబానికి చెందిన అమ్మాయి పై అత్యాచారం చేసి గర్భిణీ చేసి అబార్షన్ చేయించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పళ్లకు విగ్నేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నందువలన ఎవరూ ఏమీ చేయలేరని ఉద్దేశంతో రోజురోజుకు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.




## ఫైనల్ గా రానా మూవీ నుంచి అప్ డేట్ వచ్చేస్తోంది!




గత కొన్ని నెలలుగా కరోనా కారణంగా రిలీజ్ లు వాయిదా పడిన చిత్రాలన్నీ థియేటర్లకు క్యూ కడుతున్నాయి. ఇందులో పాన్ ఇండియా మూవీస్ నుంచి చిన్న చిత్రాల వరకు ప్రతీ సినిమా కరోనా కారణంగా థియేటర్లలోకి రాలేకపోయి. అయితే ఇటీవల పరిస్థితుల్లో మార్పులు సంభవించడంతో భారీ చిత్రాలు పాన్ ఇండియా మూవీస్.. చిన్న చిత్రాలు ఇలా వరుసగా థియేటర్ల బాట పట్టేశాయి. అయితే ఒకే ఒక్క సినిమా మాత్రం ఇప్పటికి రిలీజ్ కాలేదు. అలాగే ఆ సినిమా నుంచి ఎలాంటి అప్ డేట్ కూడా బయటికి రాలేదు.అదే రానా హీరోగా నటించిన విరాటపర్వం. వేణు ఊడుగుల డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఉత్తర తెలంగాణలో 1990 నేపథ్యంలో జరిగిన యదార్ధ సంఘనల స్ఫూర్తితో తెరకెక్కింది. ఆనాటి ఉద్యమ పరిస్థితుల్ని తెలంగాణ పల్లెల్లో జరిగిన వాస్తవిక సంఘనటలని మేళవించి ఓ యాదార్ధ చిత్ర రూపంగా ఈ చిత్రాన్ని దర్శకుడు వేణు ఊడుగుల తెరకెక్కించారు. సురేష్ ప్రొడక్షన్స్ డి. సురేష్ బాబు సమర్పణలో సుధాకర్ చెరుకూరి నిర్మించారు.సాయి పల్లవి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో భరతక్కగా ప్రియమణి నటించగా డాక్టర్ అయిన వ్యక్తి ఉద్యమ నాయకుడు రవన్నగా మారిన వైనాన్ని ఆసక్తికరంగా తెరకెక్కించారు. సినిమా అంతా పూర్తయింది. రిలీజ్ కు రెడీ గత ఏడాది 2021 ఏప్రిల్ 30న ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కరోనా కారణంగా రిలీజ్ వాయిదా పడింది. ఆ తరువాత పెద్ద చిత్రాలు దండయాత్ర మొదలైంది. ఆ తరువాత పాన్ ఇండియా చిత్రాలు బ్యాక్ టు బ్యాక్ థియేటర్లలో సందడి చేయడం మొదలైంది. అయినా ఈ సినిమా ఇంకా రిలీజ్ కావడం లేదని ఈ చిత్రంపై గత కొన్ని నెలలుగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారని ఇప్పటికే సోనిలివ్ ఓటీటీకి సినిమాని అమ్మేశారని ఇక ఈ మూవీ థియేటర్లో రిలీజ్ కావడం కష్టమేనని డైరెక్ట్ సోనీ లివ్ లోనే ఈ మూవీ స్ట్రీమింగ్ కానుందని నక్సలిజం నేపథ్యమే ఈ సినిమాకు ప్రధాన ఆటంకంగా మారిందని రకరకాలుగా వార్తలు వినిపించాయి. అయితే ఇవన్నిటికీ చెక్ పెట్టబోతోంది చిత్ర బృందం. ఫైనల్ గా శుక్రవారం రిలీజ్ అప్ డేట్ ఇస్తున్నామంటూ ఓ పోస్టర్ ని విడుదల చేసింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఈ చిత్ర రిలీజ్ డేట్ కు సంబంధించిన అప్ డేట్ ఇవ్వబోతున్నామని ప్రకటించి ఈ మూవీపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టే ప్రయత్నం చేసింది. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో చుట్టూ దళం వుండగా మధ్యలో గన్ పట్టుకుని సాయి పల్లవిని తలపించేలా ఓ యువతి కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. రవన్న (రానా) రచనలకు వీరాభిమానిగా మారి అతన్ని వెతుక్కుంటూ అడివికి వెళ్లిన యువతిగా ఇందులో సాయి పల్లవి నటించింది. జరీనా వాహెబ్ నందితా దాస్ ఈశ్వరీరావు నివేదా పేతురాజ్ సాయి చంద్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## రంగ రంగ వైభవంగా" నుండి కొత్తగా లేదేంటి సాంగ్ రిలీజ్




మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ మరియు రొమాంటిక్ నటి కేతికా శర్మ తదుపరి రంగ రంగ వైభవంగా చిత్రంలో కలిసి నటించనున్నారు. గిరీశయ్య దర్శకత్వం వహించిన ఈ సినిమా రెండో పాటను ఈరోజు విడుదల చేశారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ సాంగ్, కొత్తగా లేదేంటి మెలోడియస్ గా ఉంది. అర్మాన్ మాలిక్ మరియు హరి ప్రియ తమ గాత్రంతో దానిని మరింత అందంగా తీర్చిదిద్దారు.శ్రీమణి సాహిత్యం వినడానికి చాలా బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 1, 2022 న విడుదల కానుంది.


# మళ్లీ ట్రాక్ లోకి వచ్చేసిన మెగా హీరో



మెగా మేనల్లుడు సుప్రీమ్ స్టార్ సాయి ధరమ్ తేజ్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేశారు. న్యూమరాలజీ ప్రకారం తన పేరుని సాయితేజ్గా మార్చుకున్న ఈ యంగ్ హీరో గత ఏడాది దేవా కట్టా తెరకెక్కించిన పొలిటికల్ డ్రామా 'రిపబ్లిక్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా రిలీజ్ కు ముందే హీరో సాయి ధరమ్ తేజ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురయ్యారు. గచ్చిబౌలీలో స్పోర్ట్స్ బైక్ పై వెళుతూ స్కిడ్ కావడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదం తరువాత అపస్మారక స్థితిలోకి వెళ్లిన సాయి ధరమ్ తేజ్ ని స్థానికులు సమీప హాస్పిటల్లో చేర్పించారు.ఆ తరువాత ఆయనని కుటుంబ సభ్యులు అపోలో హాస్పిటల్ కు తలరించి మెరుగైన చికిత్సని అందించారు. ఈ క్రమంలో ఆయనకు మైనర్ ఆపరేషన్ జరిగింది. నెల రోజుల పాటు హాస్పిటల్ లోనే ట్రీట్మెంట్ తీసుకున్న సాయి ధరమ్ తేజ్ ఆ తరువాతే డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి సురక్షితంగా చేరుకున్నారు. అప్పటి నుంచి ఇంటి పట్టునే వుంటూ విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవలే కోలుకున్న ఆయన తన 15వ సినిమా సెట్ లోకి అడగుపెట్టారు. ఈ మధ్య కాలంలో బాగా బరువు పెరిగిన సాయి ధరమ్ తేజ్ ఇటీవల లభించిన టైమ్ లో తన బరువుని తగ్గించుకున్నారట. వర్కవుట్ లు చేస్తూ స్లిమ్ లుక్ లోకి వచ్చేసి ఫిట్ గా మారిపోయినట్టుగా తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ లో ఫ్యాన్స్ మీట్ ని నిర్వహించారట. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్ స్లిమ్గా పూర్తి ఫిట్ నెస్ తో కనిపించారని అని చెబుతున్నారు. ఆయన లుక్ చూసిన ఫ్యాన్స్ ఒక్కసారిగా సర్ ప్రైజ్ అయ్యారట. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ఫ్యాన్స్ ఫ్యాన్స్ మీట్ లో పాల్గొని హీరోతో పాటు కలిసి భోజనం చేయడం విశేషం. ప్రస్తుతం సాయిధరమ్ తేజ్ తన 15వ చిత్రంలో నటిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కార్తిక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ సుకుమార్ తో పాటు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంయుక్తంగా నిర్మిస్తోంది. ఈ మూవీతో పాటు సాయి ధరమ్ తేజ్ మరో రీమేక్ చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. సముద్రఖని తమిళంలో నటించి కూపొందించిన 'వినోదాయ సితం' చిత్రాన్ని తెలుగులో పవన్ కల్యాణ్ తో రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలోని ఓ కీలక పాత్రలో సాయి ధరమ్ తేజ్ కనిపించబోతున్నారు. త్రివిక్రమ్ డైలాగ్స్ స్క్రీన్ ప్లే అందించనున్న ఈ చిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాబోతోంది.

ఇదిలా వుంటే సాయి ధరమ్ తేజ్ మరో మూడు ప్రాజెక్ట్ లని కూడా లైన్ లో పెట్టినట్టుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఇవి చర్చల దశలో వున్నాయని ఫైనల్ టాక్స్ పూర్తి కాగానే వన్ బై వన్ అనౌన్స్ చేయడం జరుగుతుందట. ఇంత వరకు బ్రేక్ తీసుకున్న సాయి ధరమ్ తేజ్ ఇక పై బ్యాక్ టు బ్యాక్ బ్రేక్ లేకుండా వరుసగా సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది.

# లీల భుజంపై సుందరం స్లీపింగ్!



నేచురల్ స్టార్ నాని –నజ్రియా ఫహద్ జంటగా అంటే సుందరానికీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. యంగ్ మేకర్ వివేక్ ఆత్రేయ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు..ప్రచార చిత్రాలు ఆద్యంతం అలరించాయి. సుందరం పాత్రలో నాని..లీల థామస్ పాత్రలో నజ్రియా పోస్టర్లతోనే బోలెడంత ఫన్ క్రియేట్ అయింది.బ్రాహ్మణ యువకుడు–క్రిస్టియన్ అమ్మాయి మధ్య సాగే లవ్ స్టోరీని ఆద్యంతం కామెడీ ఎంటర్ టైనర్ గా మలుస్తున్నారు. తాజాగా యూనిట్ మరో కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లోనూ సుందరం–లీల మధ్య రొమాంటిక్ యాంగిల్ ని హైలైట్ చేస్తున్నారు.బస్సు జర్నీలో సుందరం..లీల భుజాలపైల కొంటె పరవశంలో మునిపోయాడు. భుజాలపై నిద్రిస్తున్న సుందరాన్ని లీల చేయి అడ్డు పెట్టి తోస్తున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్ లో జంట మరింత అందంగా కనిపిస్తుంది. నాని స్మార్ట్ లుక్...నజ్రియా గ్లామర్ తెరను మరింత అందంగా మలచడం ఖాయం.అలాగే పోస్టర్ లో ఎంత చిత్రం అంటూ సాగే మరో లిరికల్ సింగిల్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మే 9న 11.7 గంటలకు ఆ పాటని రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన తొలి సింగిల్ పంచె కట్టు పాటకి శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రాబోతున్న పాట శ్రోతల్ని మరింత అలరిస్తుందని టీమ్ ధీమా వ్యక్తం చేస్తుంది.సంగీత దర్శకుడిగా తెలుగు ప్రేక్షకుల్లో ఇప్పటికే వివేక్ సాగర్ తన మార్క్ వేసారు. సుందరం పాటలపై అంతే కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మ్యూజిక్ ప్రియుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండానే కంపోజింగ్ ఉందని మేకర్స్ నుంచి ధీమా వ్యక్తం అవుతోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అన్ని పనులు పూర్తిచేసి జూన్ 10న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు.ఈ చిత్రంలో నదియా..హర్ష వర్ధన్..రాహుల్ రామకృష్ణ..సుహాస్ తదితరులు నటిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: నిఖేత్ బొమల్మి...ఎడిటింగ్ రవితేజ గిరిజాల అందిస్తున్నారు.

# శత్రుఘ్న సిన్హా కుటుంబంపై నటి సంచలన ఆరోపణలు




బాలీవుడ్ లెజెండరీ నటుడు..ప్రముఖ రాజకీయవేత్త శత్రుఘ్న సిన్హా కుటుంబంపై నటి పూజా మిశ్రా సంచలన ఆరోపణలు చేసింది. ఓ ఇంటర్వ్యూ వేదికగా లెజెండరీ ఫ్యామిలీపై నిప్పులు చెరిగిన ఘటన సోషల్ మీడియా అంతటా హాట్ టాపిక్ గా మారింది. పూజా మిశ్రా మాట్లాడుతూ...సిన్హా కుటుంబం 17 ఏళ్లుగా నన్ను వేధిస్తుంది. నటిగా ఎదుగుతోన్న క్రమంలో సెక్స్ వర్కర్ గా మార్చేసారు. నాపై క్షుద్ర పూజలు చేయించి శృంగార పనులకు బానిస అయ్యేలా తయారు చేసారు. అటుపై వ్యభిచార రాకెట్ ముఠాలోకి నెట్టారు. ఇదంతా ప్రీ ప్లాన్డ్ గా సిన్హా కుటుంబం చేసింది. మానాన్న..శత్రుఘ్న సిన్హా చిన్న నాటి నుంచి స్నేహితులు. నాన్న సిన్హా కుటుంబానికి కోట్లలో అప్పులిచ్చారు. ఆ విశ్వాసం కూడా లేకుండా నన్ను ఆ కుటుంబ అన్ని రకాలుగా వాడుకుంది. శత్రుఘ్న సిన్హా..అతని భార్య పూనమ్ సిన్హా కీలు బొమ్మలా చేసి ఆడుకున్నారు అని ఆరోపించారు.ఇంకా ఆమె మాట్లాడుతూ... నా ఎదుగుదలని చూసి ఓర్వలేకపోయారు. ఒక రోజు శత్రుఘ్న సిన్హాకి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడానికి ఇంటికి వెళ్తే పూనమ్ చేతబడి చేయించిన తినుబండారాలు తినిపించింది. తర్వాత నా శరీరం అదుపు తప్పింది. ఇలా ప్రతీసారి నాపై బ్లాక్ మ్యాజిక్ ప్రయోగించి సెక్స్ లో పాల్గొనేలా చేసారు.నా కన్యాత్యాన్ని అమ్మి ఫ్యాషన్ డిజైనర్ గానే ఉండిపోవాల్సిన తన కుమార్తె సోనాక్షి సిన్హాని హీరోయిన్ ని చేసారు. పూనమ్ మహానటి. బాలీవుడ్ లో వేశ్యలు మాత్రమే పనిచేస్తారని నాన్న దగ్గర అనేది. ఆ కారణంగానే సినిమాల్లోకి తాను అడుగుపెట్టలేదని అనేది. మరి ఇప్పుడెందుకు తన కుమార్తె సోనాక్షిని హీరోయిన్ ని చేసినట్లు? ఆ కుటుంబ చేసిన పనులకే నాకింకా పెళ్లి కాలేదు. నా జీవితాన్ని ఆ కుటుంబం సర్వనాశనం చేసిందని సిన్హా కుటుంపై మండిపడింది. మరి ఈ ఆరోపణలపై శత్రుఘ్న సిన్హా కుటుంబం ఎలా రియాక్ట్ అవుతుందన్నది చూడాలి.పూజా మిశ్రా విషయానికి వస్తే బిగ్ బాస్ –5వ సీజన్ తో బాలీవుడ్ లో పాపులర్ అయింది. ఆమె బాలీవుడ్ లో కాంట్రవర్సీ క్వీన్ గా పేరుంది. ఇలాంటి ఆరోపణలు చేయడం ఆమెకి కొత్తేం కాదు. ఆమెపై పలు పోలీస్ కేసులు సైతం ఉన్నాయి. బాలీవుడ్ లో పేరున్న వ్యక్తులపై ఇలాంటి ఆరోపణలు చేసి మీడియా అటెన్షన్ డ్రా చేస్తుందని పలు మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. కేవలం పబ్లిసిటీ కోసమే ఇలాంటి అర్ధం లేని ఆరోపణలు చేస్తుందని రాసుకొస్తున్నాయి.

## సర్కారు వారి" నుంచి మాస్ డ్యూయెట్ కి డేట్ ఫిక్స్.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" భారీ అంచానాలు నెలకొల్పుకొని రిలీజ్ కి సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక్కో బిగ్ అప్డేట్ ని రివీల్ చేస్తూ మరింత హైప్ ని పెంచుకుంటూ వెళ్తుండగా ఫైనల్ గా ఈ సినిమా నుంచి మరో మోస్ట్ అవైటెడ్ మాస్ సాంగ్ రిలీజ్ కి మేకర్స్ ఇప్పుడు డేట్ ఫిక్స్ చేసారు.మహేష్ మరియు కీర్తి సురేష్ లపై ఒక స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేసి దీనిని ఈ మే 7న సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ నాడు రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. మరి ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మైత్రి మూవీ మేకర్స్ మరియు 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే మే 12న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కాబోతుంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989